: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 1 | 11-10-2021 | పుటలు : 12

నన్నయవాణి
స్థాపన : గాంధీ జయంతి 2021
వ్యవస్థాపకులు :
ఆచార్య మొక్కా జగన్నాథరావు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం - రాజమహేంద్రవరం

# నన్నయవాణి ప్రత్యేక వార్షిక సంచిక



## ప్రణుతి

ఉభయగోదావరి జిల్లాల ప్రజల విద్యాభివృద్ధికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన మాన్యులు, మహనీయులు స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు గారు. విశ్వవిద్యాలయం వారిరువురి ఆత్మ ! వారందించిన స్ఫూర్తితో, వారి ఆశయాల్ని నెరవేర్చటమే మనం చేయగలిగిన పని. అదే వారికిచ్చే ఘన నివాళి!! - నన్నయవాణి





### సమర్థవంతంగా పనిచేయడమే జక్కంపూడికి నివాళి

వార్త 12లో..

జక్కంపూడి వర్ధంతి కార్యక్రమం, న్యూస్ ' ఈవారం సమాచారం" లోపలి పేజీల్లో...

## ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి విజ్ఞప్తి



### 'దిశా' నిర్దేశం!

నమస్కారం!

మన రాష్ట్ర ప్రభుత్వం దిశ యాప్ రూపకల్పన చేసిన విషయం అందరికీ తెలిసిందే. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్. జగన్మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా మన నన్నయ విశ్వ విద్యాలయంలోనే దిశ యాప్ ను ఆవిష్కరించటం విశేషమైన అంశం.వారి ఆదేశాలతో ప్రభుత్వం విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి మహిళ,యువతి, విద్యార్థిని తమ మొబైల్ ఫోన్లో దిశయాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు చేపడుతోంది. దిశ యాప్ ప్రతి మహిళకు ఒక భద్రత. రక్షణ. ప్రతి మహిళ మొబైల్లో అది ఒక ఆయుధం. ఆపదలో ఉన్నప్పుడు ఈ యాప్ ద్వారా సమాచారం అందిస్తే పోలీస్ విభాగం నుండి రక్షణ కలుగుతుంది. మహిళలకు భద్రత, రక్షణ కల్పించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తున్నది.

ఈ యాప్‌ను మొబైల్ లో డౌన్లోడ్ చేసుకోవడం, వినియోగించడంపై అవగాహన, చైతన్యం కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, అధ్యాపకుల పై ఉంది. ఈ యాప్ ద్వారా పోలీసు శాఖ పలు రూపాల్లో మహిళల రక్షణకు అండగా ఉంటుందని తెలియజేస్తున్నాను. అన్ని కళాశాలల యాజమాన్యాలు తమ అధ్యాపకులచేత విద్యార్థినుల మొబైల్స్‌లో దిశ యాప్ ను ఇన్స్టాల్ చేయించి దాని వినియోగం పట్ల అవగాహన కలిగించాలని కోరుతున్నాను. తల్లిదండ్రులు తమ ఇంట్లో, బంధువర్గంలోని ఆడపిల్లల మొబైల్ లో దిశయాప్ డౌన్లోడ్ వినియోగం గురించి అవగాహన కలిగించాలని, అధ్యాపకులు విద్యార్థినుల మొబైల్స్ లో డౌన్లోడ్ చేయించి దాని వినియోగం,ప్రయోజనాల్ని తెలియజెప్పాలని నేను కోరుకుంటున్నాను.

ధన్యవాదాలతో... మీ

మొక్కా జగన్నాథరావు

### 'మన కళాశాలలు' శీర్షిక ద్వారా మరిన్ని విశేషాలు తీసుకొని రావాలి



నన్నయవాణి పత్రిక పిల్ల కాలువలా మొదలై గంభీరమైన గోదావరిలా ప్రవహిస్తూ నడవడం చాలా ఆనందించదగిన విషయం. ఇదొక బెస్ట్ ప్రాక్టీస్. విశ్వవిద్యాలయాల్లో మేగజైన్స్, జర్నల్స్ ఉంటాయి. కానీ ప్రతి వారమూ పత్రికను తీసుకొని రావటం అనేది చాలా కష్టసాధ్యమైన విషయం. అయినప్పటికీ నన్నయవాణి టీం పి.ఆర్.ఓ. ఆనంద్, తెలుగుశాఖ సహాయాచార్య డాక్టర్ తలారి వాసు కష్టపడుతూ ఇష్టపూర్వకంగా దీనిని ప్రొఫెషనల్ జర్నల్స్‌కి తీసిపోకుండా ప్రతి వారం తీసుకుని రావటం అనేది హర్షించదగ్గ విషయం. దీనివలన విశ్వవిద్యాలయ సమాచారం,నన్నయ ఖ్యాతి, ప్రగతి గురించి మన రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాలకు వెళుతోంది. వచ్చేవారం పత్రిక కోసం, అందులోని విశేషాల కోసం ఎదురు చూసే పాఠకులు ఎక్కువగానే ఉన్నారు. అటువంటి వారి స్పందన వింటున్నప్పుడు మంచిపని కోసం కష్టం మరిచిపోయి మరింత ఉత్సాహంగా నన్నయ టీం ముందుకు వెళ్తున్నారు. గోదావరి జిల్లాల్లోని "మన కళాశాలలు" శీర్షిక ద్వారా మరిన్ని విశేషాలు తీసుకొని రావాలని నా కోరిక. అందుకోసం ఆయా కళాశాలలు సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అది ఒక చరిత్ర అవుతుంది. సందర్భానుసారంగా వస్తున్న సంపాదకీయాలు, మంచిమాట, ప్రతిభావాణి, పుస్తక సమీక్ష వంటివి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తున్నాయి. ఈ సందర్భంగా నన్నయవాణికి సహకారం అందిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. - ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

### విశ్వవిద్యాలయ స్థాయిలో నన్నయవాణి తొలి తెలుగు వార పత్రిక



విశ్వవిద్యాలయ స్థాయిలో నన్నయవాణి తొలి తెలుగు వార పత్రిక. విశ్వవిద్యాలయ సమాచారం, కోర్సులు, విద్యా విషయాలు, సదస్సులు, కార్యక్రమాల సారాంశం,విద్యార్థుల విజయాలు, స్ఫూర్తిదాయక కథనాలు, సంపాదకీయం, మంచిమాట, ప్రతిభావాణి, పుస్తక సమీక్షలు, ముఖాముఖి... వంటి విషయాలతో ప్రతి సోమవారం ఆన్లైన్ లో విడుదలవుతూ ఆనందాన్ని,విజ్ఞానాన్ని అందిస్తోంది.ఒక ఏడాది 50 సంచికలు పూర్తి చేసుకుని వార్షికోత్సవ సంచికగా ముస్తాబై మీ ముందుకు వచ్చింది.మీ అందరి సహకారానికి నన్నయవాణి ద్వారా ధన్యవాదాలను అందిస్తున్నాను.

- ఆచార్య తుపాకుల అశోక్, రిజిస్ట్రార్,ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.

### చాలా సంతోషం



యూనివర్సిటీ విషయాలు తెలుసుకోవడానికి చాలా ఉపయోగపడుతోంది. న్యూస్ పేపర్స్ లో చదివేబదులు 'నన్నయ వాణి' ద్వారా యూనివర్సిటీ విషయాలు తెలుసుకోడం ముదా వహం.వీసీ గారిని మరియు 'నన్నయ వాణి' సంపాదకులు డా. వాసు,ఆనంద్ ని అభినందిస్తున్నాను.

- ప్రొఫెసర్ అల్లం అప్పారావు, పూర్వ ఉపకులపతి, ఐ/సి నన్నయ విశ్వ విద్యాలయం


### సంపాదక వర్గానికి శుభాకాంక్షలు




'వార్త యందు జగము వర్ధిల్లుచున్నది' అని నన్నయగారు మహాభారతంలో రాశారు. విశ్వవిద్యాలయ సమాచారాన్ని, విద్యాపరమైన అంశాలు, ప్రేరణాత్మక విషయాలతో విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడేలా ప్రతి వారం నన్నయవాణి రావటం చాలా సంతోషదాయకం. సంపాదక వర్గానికి శుభాకాంక్షల్ని తెలియజేస్తున్నాను.

- ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు, పూర్వ ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.

"The light has gone out; the light that shone in this country was no ordinary light. The light that has illumined this country for these many years will illumine this country for many more years"
--- Nehruji



# సంపాదకీయం



## స్ఫూర్తి తరంగం

*బాపు...బాపూజీ!,గాంధీ...గాంధీజీ!!*

ఆ పేర్లే పరమ మంత్రాలుగా, బీజాక్షరాలుగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని శాంతియుతంగా నడిపించాయి. శక్తిమంతమైన తెల్లదొరల సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చాయి. సత్యాగ్రహం ఆయన సూత్రం! అదే సామాన్యుల్ని అహింసా యోధులుగా మార్చింది. సత్యానికి పరమోన్నత స్థానం కల్పించింది. ఆయన ఆత్మకథ సత్యశోధన.అది ఎన్నో జీవితాల్ని మార్చింది. ఎందరి ఆలోచనలనో సరిదిద్దింది. టైమ్స్ పత్రిక 'ఈ శతాబ్దపు స్ఫూర్తి ప్రదాత ఎవరిని' ప్రశ్నించినపుడు ప్రపంచం చెప్పిన తొలి రెండు పేర్లలో ఒకటి గాంధీజీ!

డెబ్బై ఏళ్ల తర్వాత కూడా ఆయన పేరు, బోధనలు, రచనలు ఇంత ప్రభావాన్ని చూపుతున్నాయంటే,నేరుగా చూసినవారు ఇంకెంత సమ్మోహితులై ఉండాలి. జీవితాన్ని మార్చే, కర్తవ్యాన్ని తట్టిలేపే దర్శనం ఆయనది. సత్యానికి కట్టుబడి ఉండాలంటే సత్య హరిశ్చంద్రుడు కానక్కర్లేదు. గాంధీజీలాంటి సామాన్యుని కైనా అది సాధ్యమే. దానికి బలమైన సత్య సంధత ఉండాలి. త్రికరణశుద్ధిగా సత్య వ్రతాన్ని స్వీకరించాలి.గాంధీజీ దృష్టిలో సత్యం అంటే మాటకు సంబంధించినది మాత్రమే కాదు, ఆలోచనలతో ఆచరణతో ముడిపడింది కూడా. అహింస అయినా, బ్రహ్మచర్యమైనా, శాకాహారం అయినా ఆ పరమ సత్యంలో భాగాలే.

సత్యాన్ని తెలుసుకోవటానికి కొందరు అడవులకి, మరికొందరు హిమాలయాలకు ప్రయాణమవుతారు. గాంధీజీ ప్రయోగ మార్గాన్ని ఎంచుకున్నారు. భోజన విధానంతో, అహింస, సత్యాగ్రహంతో,బ్రహ్మచర్యంతో రకరకాల ప్రయోగాలు చేశారు. ఓటముల్ని సమీక్షించుకుంటూ లోపాల్ని అధిగమించారు. సాక్షాత్తు సత్యానికి ప్రతినిధి అయిన వ్యక్తి నాయకత్వం వహిస్తే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో చెప్పటానికి భారత స్వాతంత్ర్య ఉద్యమమే సాక్షి.

సత్యాన్ని స్వాగతించటానికి మన హృదయ ద్వారాల్ని ఎప్పుడూ తెరచి ఉంచాలి. గాంధీజీ చేసింది అదే. భగవద్గీతను అధ్యయనం చేశారు. బైబిల్ చదివారు. ఖురాన్ గురించి తెలుసుకున్నారు. అన్ని ధర్మాల వారితో స్నేహంగా ఉన్నారు. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకగా ఫినిక్స్ ఆశ్రమాన్ని నడిపారు. ప్రకృతి వైద్యం చేశారు.రాట్నం తిప్పారు.మహా వ్యక్తుల్ని కలుసుకున్నారు. మరుగుదొడ్లు శుభ్రం చేశారు. పుస్తకాలు రాశారు. ఎన్ని అనుభవాలు ఆయనకు.ఎన్ని ప్రయోగాలు.

మాటలో సత్యం ఉన్నప్పుడు స్వరంలో స్పష్టత వస్తుంది. దానికి గాంభీర్యం తోడవుతుంది. అప్పుడే సహజమైన నాయకుడు బయటకు వస్తాడు. ఆ నాయకుడు అనర్గళంగా మాట్లాడుతాడు.ఆ ధైర్యానికి కారణం సత్యమే! ఆ మాటలు, చూపులు, స్ఫూర్తి తరంగాలే!! గాంధీజీ నడిచిన రెండు మార్గాలు సత్యం, అహింస. (సత్యంవద!)సత్యమే మాట్లాడు. (ధర్మంచర!) ధర్మాన్ని ఆచరించు. ఎప్పటికైనా అందరూ ఆచరించవలసిన మార్గాలు అవే. రక్షించేవి కూడా అవే!

*సబ్ కో సన్మతి దే భగవాన్!!*

# పుస్తకం




## ఆత్మకథ లేక సత్యశోధన

### (మై ఎక్స్ పెరిమెంట్స్ విత్ ట్రూత్)

1925 ఈ ప్రాంతంలో గాంధీజీ ఈ పుస్తకాన్ని గుజరాతీలో రాశారు. తర్వాత ఇది అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ప్రపంచంలోని వంద అత్యుత్తమ ఆధ్యాత్మిక గ్రంథాల జాబితాలో స్థానం సంపాదించుకుంది.ప్రతి ఏడాది రెండు లక్షల కాపీలు అమ్ముడవుతున్నాయి. ఇప్పటివరకు 80 లక్షల ప్రతులు విక్రయించినట్లు అంచనా. మేనేజ్మెంట్, ఆధ్యాత్మికం, వ్యక్తిత్వ వికాసం...ఇలా మార్కెట్లోకి ఎన్ని రకాల కొత్త పుస్తకాలు వస్తున్నా బెస్ట్ సెల్లర్స్ జాబితాలో మహాత్ముని ఆత్మకథ స్థానం మాత్రం చెక్కు చెదరలేదు.

సత్యశోధన పాఠ్య పుస్తకం లాంటిది. ముందు శ్రద్ధగా చదవాలి. ఆ తర్వాత ఆ సూత్రాలన్నీ ఆకళింపు చేసుకోవాలి. మలిదశలో మనల్ని మనం గాజు నాళికగా మాలచుకొని సత్యంతో ప్రయోగాలు చెయ్యాలి.సత్య ప్రయోగాలతో రాటుదేలిన వ్యక్తి మహాత్ముడు కావచ్చు, కాకనూపోవచ్చు. కానీ పరిపూర్ణుడైన మనిషి అవుతాడు. బిడ్డగా, తండ్రిగా,భర్తగా,ఉద్యోగిగా,వ్యాపారిగా విలువల వెలుగులు పంచుతాడు.




అప నమ్మకాలు, విశ్వాస ఘాతుక చర్యలు,స్వార్థం, అర్థంలేని వస్తు వ్యామోహం ఇలా ఆధునిక సమాజం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు గాంధీజీ ఆత్మకథలో పరిష్కారం ఉంది.విద్యార్హతలు,హొదా, సంపాదన,ఆస్తిపాస్తులు.... ఓ మనిషిని గౌరవించటానికి ఇవేమీ కొలమానాలు కావంటారు గాంధీజీ. ఎదుటి మనిషిని ఆత్మ రూపంగా, సత్య స్వరూపంగా చూడమంటారు. ఆ ఆధ్యాత్మిక, నైతిక దృష్టి కోణాన్ని అలవరచుకోగలిగితే, మానవ సంబంధాలతో ముడిపడిన 90% సమస్యలు పరిష్కారం అయినట్టే. అహంకారం మంచులా కరిగిపోయినట్టే.

సత్యం ఆత్మ దృష్టిని ప్రసాదిస్తుంది.దానివల్ల బుద్ధి వికసిస్తుంది.ఆలోచనలు సువిశాలమవుతాయి. దక్షిణాఫ్రికాలోని మారిట్జ్ బర్గ్ రైల్వే స్టేషన్ లో ఎదురైన అవమానాన్ని మరొకరయితే వ్యక్తిగతంగా తీసుకునేవారు. కానీ గాంధీజీ దానిని ఒకానొక మహా రోగానికి బాహ్య చిహ్నంగా భావించారు. ఆ సత్యశోధన కారణంగానే మనసులో సత్యాగ్రహ బీజం మొలకెత్తింది.వివక్షకు వ్యతిరేకంగా అహింసా పోరాటం మొదలైంది.ఆ ధైర్యం, నాయకత్వం, సామర్థ్యం, సమ్మోహకశక్తి పరమ సత్యానికి ప్రతిబింబాలే. సత్యాన్ని మించిన భగవంతుడు లేదంటారు గాంధీజీ.మనం సత్యానికి కట్టుబడి ఉన్నప్పుడు సత్యదేవుడు మనతో సంభాషించటం ప్రారంభిస్తాడు. అంతరాత్మ ప్రబోధం అంటే అదే.ఏ నిర్ణయం తీసుకున్నా సత్యమే ప్రమాణం అవుతుంది. ధర్మమే కొలమానంగా నిలుస్తుంది.

సత్యశోధన పుస్తకాన్ని మీ చేతుల్లోకి తీసుకోండి.ఆ పుస్తకం ఫోటోల్లోకి ప్రవేశించండి. ప్రతి అనుభవం ఒక సత్య సూత్రంగా, ప్రతి ప్రయోగం ఒక సత్యావిష్కారం గా మీకు గోచరిస్తుంది.

- డా.నారాయణ నక్కిన.
(సైకాలజీ విభాగం)

## శ్రీ కోడూరి శ్రీరామ్మూర్తి

**ప్రముఖ గాంధేయవాది, రాజమహేంద్రవరం.**




గాంధీజీ సాహిత్యాన్ని,జీవితాన్ని విస్తృత అధ్యయనం చేశారు. గాంధీజీ గురించిన రచనలు చేసి పది గ్రంథాలను ప్రచురించారు. చాలా సాహిత్య విమర్శ గ్రంథాలను ప్రచురించారు.రచయిత,ఉపన్యాసకులైన శ్రీరామ్మూర్తి గారు విలువైన వారి గృహ గ్రంథాలయాన్ని నన్నయ విశ్వవిద్యాలయానికి బహూకరించారు.వారికి భక్తి పూర్వక కృత్జ్ఞతలను అందిస్తున్నాం.

- నన్నయవాణి

## ప్రతిభా వాణి

### సర్దార్ వల్లభాయ్ పటేల్

**(1875 - 1950)**



భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జవేరిభాయ్, లాడ్ బాయి దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించారు. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశంలో విలీనం చేసిన ఘనత ఈయనకే దక్కుతుంది. ఇంగ్లాండులో బారిష్టర్ పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నారు. బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు ఆధ్యక్షం వహించారు. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించారు. స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశారు. నెహ్రూ మంత్రిమండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేదించారు కూడా. నెహ్రూ శాంతికాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలులైనారు. మూడున్నర సంవత్సరాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబరు 15న మరణించారు. మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం "భారతరత్న" బిరుదు ఇచ్చింది.

పటేల్ ని జాతి జ్ఞాపకార్థంగా కేంద్ర ప్రభుత్వం 600 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని "స్టాట్యూ ఆఫ్ యూనిటీ"గా గుజరాత్ లోని కావడియా వింధ్యాచల సాత్పురా పర్వతాల మీద నిర్మించి 2018 అక్టోబర్ 31 ఆయన జయంతి రోజున ఆవిష్కరించింది.ఆ ఉక్కుమనిషికి నన్నయవాణి అక్షర నీరాజనాలు సమర్పిస్తోంది.

## స్వప్నమూ - సందేశమూ



కలలు కనండి.. కలలు కనండి కలలు భావాలుగా మారతాయి భావాలు కార్యాచరణగా ఫలిస్తాయి. మహాత్మా గాంధీ మాటల్ని గుర్తు తెచ్చుకున్నాను. "ఈ దృశ్యమాన ప్రపంచం దేన్నుంచి ప్రభవిస్తుందో ఆ చైతన్యం నువ్వే. అది నీ కన్నా వేరు కాదు. ఇంక ఆమోదించటం, ఆమోదించక పోవడం అన్న ప్రశ్నకు తావేది? జీవిత వ్యవహార ప్రయోజనం శాంతి సౌభాగ్యం కావాలి. సంఘర్షణా, పీడనా కాదు. భూ గ్రహానికి మన సందేశం ఇదే. మీరు ఏ పని చేసినా, ఏ సూత్రాన్ని ప్రవచించినా అది మానవాళి శ్రేయస్సు కోసమే కావాలి"

## మంచిమాట



పారిశుద్ధ్యం అనేది అన్నింటికన్నా ముఖ్యమైన విషయం. ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యకరమైన శరీరంలోనే ఉంటుంది.


- మహాత్మా గాంధీ





గాంధీజీ బయటకు ఎలా కనిపిస్తారో, లోపలా అలానే ఉంటారు.మహాత్ముడిని సాధారణ రాజకీయ నాయకులతో జత కలపలేం. ఆయనో పరిపూర్ణ సాధువు. నా జీవితంలో చాలామంది నాయకులే తారసపడ్డారు. గాంధీజీని మరొ కరితో పోల్చలేం దేశంలోనూ, ప్రపంచంలోనూ!

**- లార్డ్ మౌంట్ బాటన్.**



**అమ్మలగన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల పె
ద్దమ్మ సురారులమ్మ కడుపాఱడి వుచ్చిన యమ్మ, తన్నులో
నమ్మిన వేల్పుటమ్మల మనమ్ములనుండెడియమ్మ, దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యిచ్చుత మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్.**

ఆమె అమ్మలందరికీ అమ్మ. ముల్లోకాలకు మూలమైన ముగ్గురమ్మలకు మూలమైన అమ్మ. అందరమ్మలకన్నా అధికురాలైన అమ్మ.రక్కసి మూకలను శిక్షించిన అమ్మ. నమ్ముకొన్న వేల్పుటమ్మల నిండు గుండెలలో నివసించే అమ్మ.దాయాపయోనిధి అయిన దుర్గాభవాని మహత్త్వ, పటుత్వ సంపదలను ప్రసాదించాలి.

**- బమ్మెర పోతన (శ్రీమద్భాగవతం)**

**అందరికీ దసరా,విజయ దశమి శుభాకాంక్షలు!!**


**- నన్నయవాణి**

## మహాత్మా గాంధీజీ !

మానవత్వం నిండారిన మనీషి!
మానవ సేవే మాధవ సేవగా భావించావు.
నీ జన్మ, నీప్రవర్తన ఈ దేశానికి శాశ్వత సంపద.
నీ జీవిత చరిత్ర మనుషులకు ఆదర్శ గ్రంథరాజం.
ఈ దేశ వాసులు చేసుకొన్న పుణ్యఫలం.
అంటరాని తనం అనాగరికమని ఉద్ఘోదించిన
నీవు నవ నాగరికునివి .
పుట్టుకతో నీ శరీరంలో శాంతి సహనం ఓర్పు ప్రేమ గూడు కట్టుకొన్నవి.
అవి భారతీయులకు వరాలుగా మారినవి.
దేశమంతా సంచరించి ప్రజల సాధక బాధలను క్షుణ్ణంగా పరిశీలించిన నిరాశా జీవివి.
దేశంలోని ప్రజలందరూ నిన్నూ నీ ప్రవర్తననూ ఇష్టపడ్డారు.
విదేశీయులు నీ మాటను సహనాన్నీ పరీక్షించి,పిమ్మట గౌరవించి,అధిక విలువనిచ్చి నిన్ను మనీషిగా భావించారు.
ఆవేశం వద్దన్నావు అందరూ మన వాళ్ళన్నావు.
భారతీయులేకాదు,యావత్ప్రపంచ ప్రజల
మన్ననలు అందుకున్నావు .
నీ వారసత్వ సంపద దేశానికి దారాదత్తం చేసి
రాజకీయ పదవులు త్యజించిన నిస్వార్థ ప్రజా సేవకునివి.
నీ మాట భారతీయులకు వేదవాక్కు.
నీ రూపం,నీ సందేశం,నీ సంకల్పం ఈదేశ వాసుల హృదయాలలో సుస్థిరం.
నీవొక బోధ చేయని వేదాంతివి. మేము నిన్ను కోరేది,శతాబ్దాని కొక్కసారి ఈదేశ పరిస్థితిని చూసి సరిచేయమని మహాత్మా!మహర్షీ!!

**- ఖండాపు మన్మథరావు**
**పి.బి.సిద్ధార్థ కళాశాల, విజయవాడ.**

## వందేమాతరం



వందేమాతరం
వందేమాతరం

సుజలాం సుఫలాం
మలయజ శీతలామ్
సస్యశ్యామలాం
మాతరం వందేమాతరం

శుభ్రజ్యోత్స్నా
పులకిత యామినీమ్
ఫుల్ల కుసుమిత
ద్రుమదళ శోభినీమ్
సుహాసినీం
సుమధుర భాషిణీమ్
సుఖదాం వరదాం
మాతరం వందేమాతరం

కోటి కోటి కంఠ కలకల
నినాద కరాలే
కోటి కోటి భుజై ధృత
ఖర కరవాలే
అబలాకేనో మా ఎతో బలే
బహుబల ధారిణీం నమామి తారిణీం
రిపుదల వారిణీం మాతరం వందేమాతరం

తుమి విద్యా తుమి ధర్మ
తుమి హృది తుమి మర్మ
త్వంహి ప్రాణా: శరీరే
బాహుతే తుమి మా శక్తి
హృదయే తుమి మా భక్తి
తోమారయి ప్రతిమాగడి మందిరే మందిరే వందేమాతరం

త్వంహి దుర్గా దశ ప్రహరణధారిణీ
కమలా కమలదళ విహారిణీ
వాణీ విద్యాదాయినీ, నమామిత్వాం, నమామి కమలాం
అమలాం, అతులాం, సుజలాం,
సుఫలాం,మాతరం వందేమాతరం

శ్యామలాం, సరలాం, సుస్మితాం, భూషితాం
ధరణీం, భరణీం, మాతరం వందేమాతరం
వందేమాతరం

## భావం

జననీ నీకు వందనం! పుణ్యప్రదమైన గంగ, యమునాది జీవనదులను కలిగినదానవు. మధుర ఫల భరితవు. మలయ పర్వతముల నుండి చల్లదనాన్ని పొంది సేదతీర్చే వాత్సల్య పూర్ణవు అయిన తల్లీ! నీకు నమస్కరిస్తున్నాను.

స్వచ్ఛమైన తెలి వెన్నెల చేత పరవశించిన రాత్రులు గలిగి వికసించిన పారిజాత సుమాలతో శోభించే నిత్యమంగళ రూపానివి, దరహాస చంద్రికలతో మాపై ప్రేమామృతాన్ని కురిపించే వాత్సల్య పూర్ణవు. లలిత పద సంభరిత చతురవు అయిన తల్లీ! నీకు ప్రణామములు.


విజయయాత్రా సంరంభోత్సవ సమయంలో అసంఖ్యాక ప్రజల గొంతుకలలో నినదించే జయ జయ ధ్వానానివి నీవు. కోట్లాది భుజాలపై ధరింపబడిన పదునైన ఖడ్గ సముదాయం కలిగిన దానవు. అధికాధిక బల సంపన్నురాలవైన,ప్రచండ శక్తి స్వరూపిణివయిన నిన్ను అబల అని పేర్కొనటంలో ఔచిత్యం లేదు తల్లీ! శత్రు మూకలను సంహరించగల, బలోపేతమైన వీరమాతవు నీవు. ప్రాణికోటి సకల దుఃఖాలను పోగొట్టి తరింప చేయగల దానవు నీవే తల్లీ!

నీవు సమస్త జ్ఞానానివి. ధర్మానివి.సకల జీవకోటిలో చేతనా కేంద్రమైన హృదయ స్థానానివి. సకల జ్ఞాన సంపన్నురాలవు నీవు. సమస్త జీవుల ప్రాణానివి నీవు. మమ్ములను దివ్య బల సంపన్నులుగా పెంచి పోషించే వీరమాత నీవు. అరివీర భయంకరమైన మా భుజాంతర్నిహితమై ఉన్న శక్తివి నీవే తల్లీ! అమ్మా!! మా అందరి హృదయాలలో జనించే భక్తి రూపానివి నీవే. ప్రతి మందిరములోనూ నీ దివ్య మంగళ విగ్రహాన్ని ప్రతిష్టించుకుంటాం.

దశవిధ ఆయుధ ధారిని అయిన దుర్గవు నీవు.సకల సంపత్ ప్రదాయిని అయిన లక్ష్మీదేవివి నీవు. పరాపర విద్యా ప్రదాయిని అయిన సరస్వతీ మూర్తివి నీవు. తల్లీ! నీకు అభివాదములు.అనంత ఐశ్వర్య ప్రదాతవు.అనన్య సామాన్యురాలివి. పుణ్య జల పూర్ణవు,అన్నపూర్ణవు అయిన మాతృమూర్తీ! నీకు వందనములు.

సస్యశ్యామలవు, సరళ వర్తనివి, మందస్మిత వదనారవిందవు,సకలాభరణ భూషితవు అయిన మాతృమూర్తీ! విశ్వజననీ! నీకు శతకోటి వందనాలు. శత సహస్ర ప్రణామములు.

## జాతీయ గీతం జన గణ మన



1.జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్చల జలధి తరంగా తవశుభ నామే
జాగే,తవ శుభ ఆశిష మాగే,
గాహే తవ జయగాథా!
జన గణ మంగళదాయక జయహే
భారత భాగ్య విధాతా!
జయహే, జయహే, జయహే,
జయ జయ జయ జయహే!!

2.అహరహ తవ ఆహ్వాన ప్రచారిత శుని
తవ ఉదార వాణీ
హిందు, బౌద్ధ, సిఖ్,జైన,పారసిక, ముసల్మాన్ క్రిష్టానీ
పూరబ్ పశ్చిమ ఆసే,
తవ సింహాసన - పాశే
ప్రేమహార హయ గాథా!
జన గణ ఐక్య విధాయక జయహే, భారత భాగ్య విధాతా!
జయహే, జయహే, జయహే, జయ జయ జయ జయహే!

3.పతన అభ్యుదయ, బంధుర పంథా, యుగ,యుగ ధావిత యాత్రీ
హై చిర సారథి తవ రథచక్రే ముఖరిత పథ దినరాత్రి! దారుణ - విప్లవ మాఝే, తవ శంఖధ్వని బాజే
సంకట దుఃఖం త్రాతా!
జన గణ పథ పరిచాయక జయహే, భారత భాగ్య విధాతా!
జయహే, జయహే, జయహే, జయ జయ జయ జయహే!

4.ఘోర తిమిర ఘన నిబిడ నిశీథే పీడిత మూర్ఛిత దేశే జాగ్రత చిల తవ అవిచల మతగల జతనయనే అనిమేషే!
దుఃస్వప్నే ఆతంకే రక్షా కరిల అంకే
స్నేహమయీ తుమి మాతా! జన గణ దుఃఖ త్రాయక జయహే, భారత భాగ్య విధాతా!
జయహే, జయహే, జయహే, జయ జయ జయ జయహే!

5.రాత్రి ప్రభాతిల, ఉదిల రవి ఛవి పూర్ణ ఉదయగిరి భాలే, గాహే విహంగమ, పుణ్య సమీరణ నవజీవన రస ఢాలే!తవ కరుణారాగే నిద్రిత భారత జాగే
తవ చరణే నత మాథా
జయ జయ జయహే,జయ రాజేశ్వర భారత భాగ్య విధాతా!
జయహే, జయహే, జయహే, జయ జయ జయ జయహే!

### భావం :


1.సమస్త జన సమూహముల మనస్సులను శాసించువాడవును, భారతదేశపు భవితవ్యమును నిర్ణయించువాడవునగు ఓ పరమేశ్వరా! పంజాబు మొదలుగాగల (పంజాబ్, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళాది) ప్రాంతములు,వింధ్య హిమాలయాది పర్వతములు గంగా యమునాది నదులు పైకెగయు సాగరతరంగాలుగా నీ పవిత్రనామంతోనే మేల్కొనుచు నీ పవిత్ర ఆశీస్సులను కోరుచున్నవి. (ఆయా ప్రాంతాల ప్రజల హృదయాలు నీ నామస్మరణతో జాగృతమగుచున్నవి. ఆయా పర్వతాలలో నీ నామం ప్రతిధ్వనిస్తుంది. ఆయా నదీ ప్రవాహ సంగీతంలో నీ నామం గానం చేయబడుచున్నది. సముద్ర తరంగాలు నీ నామమే ఉచ్చరిస్తున్నాయి)నీ విజయ గాథలనే గానం చేస్తున్నాయి. జనసమూహములకు
శుభములను గూర్చునో భారత భాగ్య నిర్ణేతా! నీకు జయమగుగాక!

2. హిందువులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పారశీకులు, ముస్లిములు, క్రైస్తవులు... మొదలగు వివిధ మతస్థులైన ప్రజలను ఆహ్వానించుచు అహోరాత్రులు నీ స్వరము సకల ప్రాంతముల వ్యాపించుచున్నది. ప్రాక్పశ్చిమముల నుండి
ప్రేమమాలగా కూర్పబడుటకై నీ పాద పీఠిచెంత పూజా కుసుమములర్పించబడుచున్నవి. సకల జన సమైక్యతా నిర్దేశకుడవు, భారత భాగ్య నిర్ణేతవగు ఓ పరమేశ్వరా! నీకు జయమగుగాక!

3. జాతుల ఉత్థాన పతనములతో రాటుదేలిన మార్గమున మానవేతిహాస రథమును నడిపించు ఓ నిరంతర సారథీ! ఆందోళనలు ఉత్పాతముల నడుమ నిరాశతో క్రుంగువారికి నీ శంఖధ్వని ధైర్యమునిచ్చి కష్టాలలో జీవితయాత్రలో మార్గదర్శనం చేయుచున్నది. సంకటముల నుండి రక్షించు ఓ పరమేశ్వరా! నీకు జయమగు గాక!

4. ఘోర నిశీథ నిబిడాంధకారమున క్రుగ్గి మూర్ఛితురాలైన దేశమాత ముఖమును నీ అనిమేష జాగృత నయనాలతో వీక్షించి స్నేహపూర్ణ మాతృహస్తమునందించి నిరాశావహ దుస్స్వప్న తమస్సులనుండి రక్షించు ఓ పరమేశ్వరా!భారత భాగ్య నిర్ణేతా!నీకు జయమగు గాక!

5.రాత్రి తొలగి ఉదయగిరిపై సూర్యుడుదయించుటతో పక్షుల గానము, ప్రభాత వాయువులు జీవితమున నవజీవనరసమునుగొని వచ్చుచున్నవి.నీ ప్రేమామృత కరస్పర్శతో భారతజాతి
జాగృతమై నీ పాదముల ముోల శిరస్సు వంచుచున్నది. రాజాధిరాజువును భారత భాగ్య నిర్ణేతవునగు ఓ పరమేశ్వరా! నీకు జయమగు గాక!



రక్తమాంస నిర్మితమైన దేహాకృతిలో గాంధీజీ అనే ఒక మహాత్ముడు ఈ లోకంలో సంచరించాడనే విషయాన్ని తెలుసుకుని రాబోయే తరాలు నమ్మవేమో!

- ఆల్బర్ట్ ఐన్ స్టీన్.

## చాలా ప్రొఫెషనల్



ఒక విశ్వవిద్యాలయ స్థాయిలో వారపత్రికను ప్రచురించడం ఒక సాహసం..ప్రతి సంచికను చాలా ప్రొఫెషనల్ గా ప్రచురించడం అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం.వివిధ మీడియా సంస్థలు ప్రచురిస్తున్న దినపత్రికలకు ఏ మాత్రం తీసిపోని విధంగా వారం,వారం రంగుల ముఖచిత్రాల్తో ముద్రించడం ముదావహం. విశ్వసనీయత ప్రాతిపదికన విశ్వవిద్యాలయానికి సమాజానికి వారధిగా, సమాచార సారధిగా నన్నయవాణి నలుదిశలా విస్తరించడం అభినందనీయం. అంతర్జాలంలో నూరు వెబినార్లు దిగ్విజయంగా పూర్తి చేసి రికార్డ్ సృష్టించిన వైనాన్ని ప్రపంచానికి చేరవేసిన నన్నయవాణి కి అక్షరనీరాజనాలు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు గారు అందించిన ప్రోత్సాహం , మీడియా సెల్ సమన్వయకర్త సోదరుడు పువ్వల ఆనంద్ కి, డా.తలారి వాసు కి అతని బృందానికి ఉత్సాహంగా మారి పత్రికను నిరంతరం నిర్విఘ్నంగా ప్రచురించడానికి వీలుకల్పించింది.పుస్తక సమీక్షలు, గొప్పవాళ్ళ జీవితాలను ప్రచురించడం,ప్రతి సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక వ్యాసాలు రాయడం నన్నయ వాణి ప్రత్యేకత.భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని,అక్షరానికి లక్ష్యాన్ని జోడించి విశ్వవిద్యాలయం ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేయాలని కోరుకుంటూ..
విజయోస్తు!

**- ఆచార్య పీటా బాబీవర్ధన్,**
**మీడియా సెల్ పూర్వ డీన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం.**

## విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పత్రిక పాత్ర కీలకం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రారంభించిన నన్నయవాణి వంటి పత్రిక ప్రతీ విశ్వవిద్యాలయానికి అవసరం. విశ్వవిద్యాలయ సమాచారాన్ని సమాజానికి అందించడంతో పాటు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పత్రిక పాత్ర కీలకంగా ఉంటుంది. ప్రతీ వారం పత్రికను తీసుకొని రావటం చాలా కష్టతరమైనా, దానిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న సంపాదక మండలికి అభినందనలు. నన్నయవాణి వార్షికోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ సిబ్బందికి, విద్యార్థులకు, నన్నయవాణి పాఠకలోకానికి శుభాకాంక్షలు.

**- ఆచార్య జి.యస్.గేబ్రియల్ విశ్రాంతాచార్యులు,**
**భాషాశాస్త్రశాఖ,పొట్టిశ్రీరాములు**
**తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.**

## మార్గదర్శిగా నన్నయవాణి పత్రిక



తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలకు నన్నయవాణి పత్రిక మార్గదర్శిగా ఉంది. ఆదికవి నన్నయ పేరుతో ఏర్పడిన విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయాల స్థాయి తొలితెలుగు పత్రికగా నన్నయవాణి వారపత్రికను తీసుకురావడం చాలా గొప్ప విషయం. మహెూన్నత సంకల్పంతో నన్నయవాణిని స్థాపించిన వీసీ ఆచార్య జగన్నాథరావుగారికి, సంపాదక మండలికి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం తరుపున అభినందనలు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు అన్ని వర్గాల వారికి నన్నయవాణిలో అవకాశం కల్పిస్తూ మంచి రచనలను,సమాచారాన్ని అందిస్తున్నారు.నన్నయ విశ్వవిద్యాలయ ప్రతిబింబంగా మిగిలిన విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా ఉన్న నన్నయవాణికి వార్షిక శుభాకాంక్షలు

**ఆచార్య లేబారు విజయ కృష్ణారెడ్డి(ఎల్వీకె) రిజిష్ట్రార్, విక్రమ సింహపురి**
**విశ్వవిద్యాలయం, నెల్లూరు**


## వార్షికోత్సవం జరుపుకోవటం సంతోషం



ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం వారం వారం ప్రచురిస్తున్న "నన్నయవాణి"- పత్రిక వార్షికోత్సవం జరుపుకోవటం సంతోషం.సంస్థ సాధించే అభివృద్ధికి పత్రిక అద్దంపడుతోంది. గోదావరీ మండలాల్లో ప్రత్యేక విశ్వవిద్యాలయ సాధనకోసం ఎంతో పోరాడగా లభించిన ఈ విశ్వవిద్యాలయం అచిరకాలం లోనే ఆశించినదానికన్నా ఎక్కువ అభివృద్ధి సాధించింది. గతంలోపనిచేసిన ఉపకులపతులు, రిజిస్ట్రార్లు కావించిన కృషికి మరింత నిర్మాణాత్మక దృష్టితో పనిచేస్తున్న ప్రస్తుతం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గారిని- రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ గారిని గారిని, వివిధ విభాగాల ఆచార్యుల్ని అధ్యాపక- అధ్యాపకేతర సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. విద్యార్థినీవిద్యార్థులు నన్నయ విశ్వవిద్యాలయం వల్ల గొప్పలాభంపొందగలరని ఆశిస్తూ అందరికీ శుభాకాంక్షలు అందిస్తున్నాను.

**- డా.చినమిల్లి సత్యనారాయణ రావు**
**కార్యదర్శి, శ్రీ Y.N. కళాశాల, నరసాపురం.**

## చక్కని సంపాదకీయం



ఆదికవి నన్నయ "శ్రీ వాణీ" అని భారతమునారంభించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వారు తమ సంస్థ వార్తా సమాచారాల్ని"నన్నయవాణి" పేరిట వారంవారం అన్ని కళాశాలలకు తెల్పుతున్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలు కళాసాంస్కృతిక సారస్వత రంగాలు, పరిశోధనపై దృష్టి, విద్యార్థులకృషి, ఆచార్యుల విజయాలు, విశ్వవిద్యాలయం సాధిస్తున్న క్షణక్షణాభివృద్ధి, ఉపకులపతి గారి ఆశలు, ఆశయాలు, వారు సంస్థ ప్రగతికోసంజరుపుతున్న నిర్విరామపోరాటం, సదస్సుల సమాచారాలు తెలియటమే గాక చక్కని సంపాదకీయం, ఉపకులపతి ఉవాచ ,సుధామయ సూక్తులు ప్రతిసంచికని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న తీరు హృద్యానవద్యాలు. పదికాలాలపాటు పదిలంగావించుకొనే స్థాయిలో నడిచే ఇట్టి పత్రికలు ఆచార్యులకు విద్యార్థులకు స్ఫూర్తిని నింపటమేగాక విశ్వవిద్యాలయంలోని ప్రతిపనిలోను పారదర్శికత పరిఢవిల్లగజేయటంతథ్యము. ఈసందర్భంగా ఉపకులపతిగారిని పత్రిక బాధ్యతవహించు ప్రతియొక్కరిని మనసారా అభినందిస్తున్నాను. "వార్తయందు జగతివర్ధిల్లుచున్నది!"ఽఅనేగదానన్నయవాణి!!

**- ఆచార్య పొన్నపల్లి శ్రీరామారావు**
**ప్రిన్సిపాల్, మలికిపురం**

## నన్నయవాణి నిర్వహణ ప్రశంసనీయం



నన్నయ విశ్వవిద్యాలయం ప్రగతి పథంలో నడుస్తుందనడానికి నన్నయ వాణి సాక్ష్యం. ఒక విశ్వవిద్యాలయం యొక్క సమగ్ర సమాచారం ఇచ్చే పత్రికలు గతంలో తక్కువ. అరుదైన మార్గాన్ని ఎంచుకొని నన్నయవాణి నిర్వహించడం ప్రశంసనీయం. ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయంయొక్క సమాచారం ఈ పత్రిక ద్వారా తెలుస్తోంది.ఇది విశ్వవిద్యాలయానికి ఒక రికార్డ్. మంచి కృషికి దర్పణం నన్నయవాణి. సంపాదకవర్గానికి అభినందనలు.

**- డా.అరిపిరాల నారాయణరావు, తెలుగు వెలుగు - రాజమహేంద్రవరం**


## సంచిక బాగుంది..



సంచిక బాగుంది. విశ్వవిద్యాలయ సమాచారానికి, విద్యా విషయాలకు వేదికగా నిలుస్తోంది. శుభాకాంక్షలు. నిర్వాహకులకు అభినందనలు. పత్రిక చక్కగా వస్తోంది.

**- ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి, యోగి వేమన**
**విశ్వవిద్యాలయం.**


## proud alumnus of Adikavi Nannaya



I am a proud alumnus of Adikavi Nannaya University. I have done my PG diploma in Yoga. I am also associated with some of the University's academic activities by giving a few guest lectures. I feel Nannayavani is such a marvellous Publication that it provides all the information needed for those attached to University. Even for the outsiders, offering the panoramic picture gives the vicarious satisfaction of being associated with the University. I congratulate University Authorities for initiating and encouraging this activity and applaud the editorial team for maintaining the publication so lively and timely. I wish you all the best

**.-- Dr. Rama Reddy Karri**
**Manasa Hospital, RJY**

## చైతన్యవాణి - నన్నయ వాణి



ఏదో ఓ కార్యక్రమం నిర్వహించి చప్పట్లు కొట్టేసి చేతులు దులిపేసుకోకుండా,ఆ కార్యక్రమ జ్ఞాన సారం కలంలో పోసి పండిస్తున్న 'నన్నయ వాణి' ఆదికవికి నిజమైన అక్షరమాల. ఓ విశ్వ విద్యాలయం ఇలా తమ కార్యక్రమాలశ్రమ సంపదను భవిష్యత్ తరాలకు చారిత్రక సాక్ష్యం చేయడం ఎంతయినా అభినందనీయం. ఓ పత్రికను బయటకు తీసుకురావడం అంటే ఓ ఆడ పిల్లకు పెళ్ళి చేసి అత్తవారింటికి పంపడంతో సమానమే.ఇలా ఎన్నో కన్యాదానాలు చేసిన ఫలితం పొందుతున్న ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి ఈ సందర్భంలో ప్రత్యేక శుభాకాంక్షలు. ఆర్థికపరిపుష్టి లేదా, చదువరుల సంఖ్య ఉన్నంతమాత్రాన పత్రికల నిర్వహణలో విజయం సాధించలేం. రచనా సామర్థ్యం, సమాచార సేకరణలో విభిన్న శైలి ఉన్నప్పుడే ఏ పత్రిక అయినా రాణిస్తుంది. రాజకీయ పత్రికల నిర్వహణతో పోలిస్తే విద్యారంగ పత్రికల నిర్వహణ కత్తిమీద సాము అనే చెప్పాలి. ఇలా కత్తిమీద సాము చేస్తూ, కలాలకు పదునుకు వేదికగా నన్నయవాణి సర్వ వ్యాప్తం కావడం చాలా ఆనందం కలిగిస్తోంది. పరిపాలకుల ఆసక్తి ఉన్నప్పుడే విద్యాసంస్థల పత్రికలు ముందుకు సాగుతాయనడానికి నిదర్శనం నన్నయవాణి. విశ్వ విద్యాలయంలో జరిగే వివిధ గోష్టులు, ప్రముఖుల ఉపదేశాలు శాశ్వతంగా పత్రిక రూపంలో భద్రపరిచే తీరు భవిష్యత్ తరానికి ఎంతో ఉపయోగం అనే చెప్పాలి. నన్నయవాణి చదివింపచేస్తున్న బృందంలోని మిత్రులు డా.తలారి వాసు, శ్రీ ఆనంద్ తదితరులకు శుభాకాంక్షలు.

**- సన్నిధానం శాస్త్రి**

## సిపి బ్రౌను మందిరం రాజమహేంద్రి



ఆదికవి నన్నయ మహకవి పేరుతో ఏర్పాటు చేయబడ్డ విశ్వవిద్యాలయంలో 'నన్నయ వాణి' పేరుతో పత్రిక స్థాపించబడడం,ఆ ఆపత్రిక నిర్విఘ్నంగా ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషించతగ్గ విషయం. నిర్వాహకులకు అభినందనలు. పత్రిక చక్కగా వస్తోంది.విలువల విషయంలో ఎక్కడా రాజీపడకుండా, ఒక విశ్వవిద్యాలయ పత్రిక ఎలా నడపాలో అలా నడుపుతున్నారు.దిగ్విజయంగా నడుస్తున్న నన్నయవాణి శాశ్వత వాణి కావాలి..కేవలం 'ఆకాశవాణి'లా ఉండిపోకూడదని ఆశిస్తూ... మరోసారి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**-సుదర్శన్,గౌరవ సంపాదకుడు,ప్రజాపత్రిక, రాజమండ్రి.**





గాంధీజీ లోని నిరాడంబరత నన్ను బలంగా ప్రభావితం చేసింది. మహాత్ముడు నా జీవితంలో తారసపడకపోయి ఉంటే, నేను ఓ మామూలు న్యాయవాదిగా మిగిలే వాడినేమో.

- బాబు రాజేంద్ర ప్రసాద్

## ప్రత్యేక ఆకర్షణగా నన్నయ వాణి



విశ్వవిద్యాలయ సమాచారం నన్నయవాణి పత్రిక ద్వారా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వారంలో జరిగిన వార్తల సమాచారంతో పాటు విద్యార్థులు, మేధావులు, పుస్తక సమీక్షల భాగస్యామ్యంతో వచ్చే రచనలు చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ పత్రికలో ఉండే విశ్వవిద్యాలయానికి సంబంధించి అమూల్యమైన సమాచారమే ఆన్లైన్ లో విస్తృత ప్రచారానికి కారణం అవుతుంది.

**- ఆచార్య కె.శ్రీ రమేష్,**
**ఈసీ మెంబర్, ప్రత్యేకాధికారి, తాడేపల్లిగూడెం క్యాంపస్.**

## ప్రగతికి నన్నయవాణి దోహదం



విద్యాపరమైన విషయాలు, కార్యక్రమాలన్నీ విద్యార్థులకు తెలియటానికి, అవగాహన కలిగించడానికి వారి ప్రగతికి నన్నయవాణి ఎంతో దోహదపడుతుంది. మంచిమాట, ఎడిటోరియల్స్, బుక్ రివ్యూ, ప్రతిభావాణి ఎంతో ప్రేరణాత్మకంగా ఉంటున్నాయి. విద్యార్థులతోపాటు ఫ్యాకల్టీకి, సమాజానికి, విద్యావంతులకు విశ్వవిద్యాలయ సమాచారాన్ని చేరవేసే పనిలో నన్నయవాణి కృషి చేస్తోంది. సంపాదక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**డా. కె.రమణీశ్వరి, ప్రిన్సిపాల్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.**

## విశ్వవిద్యాలయ సమాచారానికి ఆధారంగా నన్నయవాణి కృషి



విశ్వవిద్యాలయ సమాచారానికి ఆధారంగా నన్నయవాణి కృషి చేస్తోంది. విలువలు, సంతోషాలు ఎల్లప్పుడూ ఉపకులపతి వారి సమర్థ నాయకత్వంలో వర్ధిల్లుతున్నాయి. విశ్వవిద్యాలయ విషయాలు అక్షరబద్ధం కావడానికి, వాటిని ఒక చరిత్రగా భద్రపరచడానికి నన్నయవాణి కారణమవుతోంది. వివేకం అనేది ఒక నిధి. విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరి ఎదుగుదల, అభివృద్ధికి నన్నయ వాణి దోహదపడుతున్నందుకు నాకు సంతోషంగా ఉంది. ఈ వార్షిక సంచిక సందర్భంలో సంపాదక మండలికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**- ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్, విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల.**

## దశదిశలా నన్నయ ఖ్యాతి



నన్నయవాణి విశ్వవిద్యాలయంలో జరిగే కార్యక్రమాలు, అభివృద్ధి విషయాలు ఎప్పటికప్పుడు సమాజానికి అందిస్తోంది. స్టూడెంట్స్, ఫ్యాకల్టీకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విద్యా వంతులందరికీ విశ్వవిద్యాలయ సమాచారం అందుతూ నన్నయ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తిచేస్తోంది. ఈ సందర్భంగా సంపాదక వర్గానికి నా శుభాకాంక్షలను అందిస్తున్నాను.

**- ఆచార్య పి.సురేష్ వర్మ, డీన్,ఎకడమిక్ అఫైర్స్,అనూర్.**

## ఎక్కువ మందికి సమాచారాన్ని అందించే గొప్ప సాధనం



విశ్వవిద్యాలయ స్థాయిలో నన్నయవాణి పత్రిక మంచి ప్రయోగం. విలువైన విద్యా సమాచారంతో చాలా చక్కగా వస్తోంది. వ్యక్తిత్వ వికాస విషయాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనం. నిర్వాహకులకు శుభాభినందనలు.

**డా.ఎస్.ప్రభాకర్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, రాజమహేంద్రవరం.**

## విద్యాలయ అభివృద్ధికి సూచికగా నన్నయవాణి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి నన్నయవాణి సూచికగా ఉంది. విశ్వవిద్యాలయంలో జరిగే అన్ని కార్యక్రమాలు నన్నయవాణిలో కవర్ అవుతున్నాయి. అందరికీ అర్థమయ్యే సరళమైన భాషలో విద్యాలోకానికి నన్నయవాణి చేరువవుతుంది. వీసీ జగన్నాథరావు గారి ప్రోత్సాహం, సంపాదకుల సహకారాలకు అభినందనలు. విశ్వవిద్యాలయ పత్రికగా ఏడాది పూర్తి చేసుకున్న నన్నయవాణి భవిష్యత్ లో మరిన్ని విజయాలను సాధించాలి.

**- డా.బి.జగన్మోహనరెడ్డి, ఈసీ మెంబర్.**

## Achievements and Aspirations of the AKNU



**V** - Vision of the VC and Voice of University
**A** - Achievements and Aspirations of the AKNU -
**N** - irantar Nurturing of Creative Talents
**I** - Innovative Inhibitor of Isolation During Pandemic

**- Dr. V. Persis Principal, University College Of Engineering**

## మన్ననలు పొందుతున్న నన్నయవాణి



విశ్వవిద్యాలయంతో సంబంధం ఉన్న దేశ విదేశాలలోని అందరికీ ఆన్లైన్ ద్వారా నన్నయవాణి పత్రిక సమాచారాన్ని అందిస్తూ అందరి మన్ననలు పొందుతుంది. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులకు, విద్యార్థులకు విశ్వవిద్యాలయ సమాచారం నన్నయవాణి ద్వారా సులభంగా అందుతుంది. నన్నయవాణి పత్రికను స్థాపించిన వీసీ జగన్నాథరావు గారికి దానిని ముందుకు తీసుకువెళ్తున్న సంపాదక వర్గానికి కృతజ్ఞతలు.

**- డా.పి.విజయ నిర్మల, కోఆర్డినేటర్ యూజీసీ సెల్.**

## నన్నయవాణి ద్వారా చక్కని సమాచారం



విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులకు, అధ్యాపకులకు తమ భావాలను, రచనలను, కళలను వ్యక్తపరచుకొనే చక్కని అవకాశం నన్నయవాణి ద్వారా అందుతుంది. ప్రతీ వారం నన్నయవాణి పత్రికలో వచ్చే వార్తలు ఒక డేటాబేస్‌గా ఉపయోగపడుతున్నాయి. విశ్వవిద్యాలయం నిర్వహించే అన్ని కార్యక్రమాలు నన్నయవాణిలో భద్రంగా ఉంటున్నాయని ఆ సంచికలను చూస్తే ఎప్పుడు ఏ కార్యక్రమాలు జరిగాయో సులభంగా తెలుస్తున్నాయి.

**- డా.బి.కెజియారాణి,**
**ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్**

## 'NannayaVani' is spreading knowledge



'NannayaVani' is spreading knowledge as well as news. Further it is helping students, scholars and faculty to improve their creative skills while providing exposure to various life skills.

**-- Dr.D.Jyotirmayi, Director, Directorate of Admissons,ANUR.**

## క్రమం తప్పకుండా నన్నయవాణి పత్రిక విడుదల పెద్ద ఛాలెంజ్



ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నన్నయవాణి పత్రికను విడుదల చేయడం పెద్ద ఛాలెంజ్. ఛాలెంజ్ గా తీసుకుని నన్నయవాణి పత్రికను నడిపిస్తున్న వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ గారికి, డా.తలారి వాసు గారికి, పి.ఆర్.వో ఆనంద్ కు అభినందనలు. విశ్వవిద్యాలయ భావవ్యక్తీకరణకు, విశ్వవిద్యాలయ అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా నన్నయవాణి ముందుకు సాగుతుంది.

**- డా.ఎం.కమలకుమారి, ప్రత్యేకాధికారిణి, కాకినాడ క్యాంపస్**


## ఎక్కువ మందికి సమాచారాన్ని అందించే గొప్ప సాధనం



వార్త పత్రికకు ఉన్న అన్ని లక్షణాలతో ప్రతీ వారం విశ్వవిద్యాలయం నుండి విడుదల అవుతున్న నన్నయవాణి తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి సమాచారాన్ని అందించే గొప్ప సాధనం. ప్రతీ సోమవారం నన్నయవాణి అన్ని వాట్సప్ గ్రూప్ లలో హల్ చల్ చేస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల అధికారులు, యాజమాన్యాలు ఇలా అన్ని వర్గాల వారికి నిమిషాల వ్యవధిలో అన్ని గ్రూప్ లకు చేరిపోతుంది. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వీసీ గారికి, సంపాదకులకు అభినందనలు.

**డా.కె.సుబ్బారావు, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్**

## సంపాదకుల కృషి, పట్టుదలకు అభినందనలు



ప్రతీ వారం పత్రికను విడుదల చేయడం చాలా కష్టమైన వ్యవహారం. ఎంతో సాధన చేసి విలువైన సమాచారాన్ని పత్రిక ద్వారా అందరికీ అందిస్తున్న సంపాదకుల కృషి, పట్టుదలకు అభినందనలు. మిగిలిన విశ్వవిద్యాలయాలలో లేని యూనిక్ ను మన విశ్వవిద్యాలయానికి ఉండాలని వీసీ జగన్నాథరావు గారి ఆలోచనతో రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ గారి సహకారంతో డా.తలారివాసు, పి.ఆర్.వో ఆనంద్ లు చక్కని టీమ్ వర్క్ చేస్తున్నారు. నన్నయవాణి సంపాదకులకు, పాఠకులకు వార్షిక శుభాకాంక్షలు.

**- డా.ఎ.మట్టారెడ్డి, డీన్ ఎగ్జామినేషన్స్.**

## విద్యా , సాంస్కృతిక విషయాలకు వేదిక



నన్నయవాణి విశ్వవిద్యాలయ సమాచారానికి, విద్యా విషయాలకు, సాంస్కృతిక విషయాలకు వేదికగా ఉంది. చక్కని విషయాలతో అందరినీ అలరిస్తోంది. ప్రతివారం చక్కని కృషితో తీసుకొనివస్తున్న సంపాదక మండలికి శుభాకాంక్షలు.

**- డా.నూకరత్నం,**
**కోఆర్డినేటర్,ఉమెన్ సెల్,ANUR.**


## ప్రతీవారం మంచి కార్యక్రమాలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రగతికి అద్దంలాగా నన్నయవాణి నిలుస్తుంది. విశ్వవిద్యాలయంలో ప్రతీవారం మంచి మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి వాటిన్నింటిని ఒకచోటకు చేర్చి చక్కని సంచికలు విడుదల చేస్తున్నారు. విశ్వవిద్యాలయ ప్రగతిని ప్రతిబింబిస్తూ నన్నయవాణి పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.

**- డా.ఎన్.ఉదయభాస్కర్, డీన్, స్టూడెంట్ అఫైర్స్.**

## వినూత్న ప్రయత్నానికి చక్కని ఫలితాలు



వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా తెలుగులో తొలి సారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నన్నయవాణి వారపత్రికను ప్రారంభించారు. ఈ వినూత్న ప్రయత్నానికి నన్నయవాణి పేరుతో చక్కని ఫలితాలు వస్తున్నాయి. కోవిడ్ సంక్షోభంలో కూడా నన్నయవాణి ఆగకుండా సాగిపోవడం విశేషం. విశ్వవిద్యాలయ సమాచారం ప్రజలందరికీ సులభంగా అందుతుంది. వార్షికోత్సవ శుభాకాంక్షలు!!


**డా.కె.వి.స్వామి, నాక్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్**



నా ప్రయత్నం లేకుండానే గాంధీజీ ఉపన్యాసం నా చెవుల్ని తాకింది. నా మనసుకూ ఎక్కింది. ఎంచుకున్న మార్గం మీద ఆయనకున్న నమ్మకం గొప్పగా అనిపించింది. క్రమక్రమంగా గాంధీజీ నా ఆలోచనల్లో భాగమయ్యారు.

- సర్దార్ వల్లభాయ్ పటేల్.

Tagore first called Gandhi a Mahatma or a great soul. He said at "Gandhiji's call India blossomed forth to new greatness, just as once before, in earlier times, when Buddha proclaimed the truth, of fellow feeling and compassion among all living creatures"



# అభివృద్ధి పథంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు





## ప్రగతి నివేదిక

**గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి పావన గౌతమీతీరంలో వెలసింది ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం. ఈ సంస్థ ప్రజల అభీష్టం! నాయకులు సాధన! మహనీయుల శ్వాస!! స్నాతకోత్తర విద్యతో ప్రతి ఏటా కొత్త కోర్సులను ఏర్పాటు చేస్తూ, గోదావరి జిల్లాల కళాశాలలకు విద్యాపరమైన మార్గదర్శకాలను అందిస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నంలో నన్నయ విశ్వవిద్యాలయం క్షణక్షణాభివృద్ధి చెందుతోంది.**


విశేషమైన విద్యా ప్రణాళికలతో, విద్యార్థులకు మేలు చేకూర్చే నిరంతరమైన ఆలోచనలతో, బహుముఖ ప్రజ్ఞతో ప్రస్తుత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. బాధ్యతలను తీసుకున్న అనతికాలంలోనే విశ్వవిద్యాలయానికి ISO,AICTE గుర్తింపును సాధించారు.ఇండోర్ హాల్,స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలకు ఖేలో ఇండియా ప్రాజెక్ట్( క్రీడాభివృద్ధి సంస్థ (SAI) నుండి 8.30 కోట్ల నిధుల సాధన, త్వరలోనే NAAC గ్రేడింగ్ తీసుకుని వచ్చే పనిలో విశ్వవిద్యాలయ ఆచార్యులతో, సిబ్బందితో నిమగ్నమై ఉన్నారు. గోదావరి జిల్లాల విద్యార్థులకు మరిన్ని కొత్త కోర్సులను విద్యా వసతుల్ని అందించే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. కొత్త కోర్సులు, వసతులు, సౌకర్యాలు వంటి వాటికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ ప్రతిపాదనను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నారు. రెండు జిల్లాలను సస్యశ్యామలం చేసే గోదావరి ప్రవాహంలా ప్రతిష్ఠాత్మకంగా విశ్వవిద్యాలయం ముందుకు సాగుతోంది.

సమాజంలో స్తబ్దత ఆవరించిన కోవిడ్ సమయంలో విద్యాపరమైన చైతన్య భూమికను విశ్వవిద్యాలయం పోషించింది. అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థులకు వారివారి విషయాలపై అవగాహన పరిజ్ఞానానికి ఆయా విభాగాల ఆచార్యులు వెబినార్స్ నిర్వహించారు. సుమారుగా 100 కు పైగా వెబినార్లు,అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు,వర్క్ షాప్స్ కోవిడ్ సమయములో నిర్వహించి అధ్యాపకులు,విద్యార్థులకు విద్యా సేవలందించిన ఘనత రాష్ట్రంలో నన్నయ విశ్వవిద్యాలయానికే దక్కుతుంది.

విశ్వవిద్యాలయం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆన్లైన్లో పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ పూర్తి చేసింది. ఉన్నత విద్యా మండలి, ప్రభుత్వ అధికారులు, సీనియర్ ప్రొఫెసర్ల సలహాలు, సూచనలు తీసుకుంటూ నిరంతరం విద్యార్థులకు మేలు చేసే ప్రయత్నంలో ఉంది. విద్యా సంవత్సరంలో నష్టపోయిన కాలాన్ని సద్వినియోగం చేసింది. ప్రస్తుతం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ సిలబస్ పూర్తి చేసే పనిలో ఆచార్యులు నిమగ్నమయ్యారు. ది.10 జనవరి 2019 న బాధ్యతలు స్వీకరించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పాలనలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంతో అభివృద్ధిని సాధించింది. వీసీ జగన్నాథరావు నాయకత్వంలో సాధించిన కొన్ని అంశాలను ఇక్కడ ప్రస్తావిస్తున్నాం.

మిగిలినవి.. 8లో..

## 100 వెబినార్స్




కోవిడ్ సమయంలో విజ్ఞానాన్ని వికసింపచేయడానికి వందకు పైగా వెబినార్స్ నిర్వహించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో నన్నయ విశ్వవిద్యాలయం ప్రథమ స్థానంలో నిలచింది. జాతీయ అంతర్జాతీయ ఆన్లైన్ సదస్సుల ద్వారా ఎందరో ప్రముఖులు అమూల్యమైన సందేశాల్ని అందించారు.

## ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు



నన్నయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ కోర్సులు ఏర్పాటు చేసిన నాటి నుండి ఎదురు చూస్తున్న ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తింపును సాధించాం

## ISO సర్టిఫికేషన్



ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ గుర్తింపును సాధించాం. విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు సాధన కోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ISO సర్టిఫికేషన్ చాలా ప్రధానమైనది. విశ్వవిద్యాలయ నాణ్యతా ప్రమాణాలు ఐ.ఎస్.ఓ. సర్టిఫికేషన్ ద్వారా తెలుస్తోంది.

## నన్నయవాణి



విశ్వవిద్యాలయాల చరిత్రలో ఇప్పటి వరకు ఏ విశ్వవిద్యాలయంలో లేనివిధంగా తొలిసారిగా తెలుగులో విశ్వవిద్యాలయ వారపత్రిక నన్నయవాణిని ప్రారంభించాం. విశ్వవిద్యాలయ సమాచారంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, కవులు, రచయితల రచనలను ఇందులో ప్రచురిస్తున్నాం.నన్నయవాణి పత్రిక ప్రతి సోమవారం ఆన్లైన్లో విడుదలవుతూ ఇప్పటికీ దిగ్విజయంగా 51 సంచికలతో ఒక ఏడాదిని పూర్తి చేసుకుంది.

## క్రీడాభివృద్ధికి 8.30 కోట్లు



ఖేలో ఇండియా ప్రాజెక్ట్ (క్రీడాభివృద్ధి సంస్థ SAI) నుండి విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికి 8.30 కోట్లు కేటాయించారు. ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి క్రీడా నిర్మాణాలు ఈ నిధులతో చేపడతాం. విశ్వవిద్యాలయానికి కేంద్రం నుండి తొలిసారిగా నిధులు రావడం హర్షణీయం.

## ప్రాజెక్టు ప్రపోజల్స్

విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ అధ్యాపకులచే ప్రత్యేక ప్రాజెక్టులకు ప్రపోజల్స్ పంపించే విధంగా మార్గనిర్దేశం చేసాం. ప్రాజెక్టు ప్రతిపాదనలు ఎంపికైతే విశ్వవిద్యాలయానికి నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందుతుంది.

## బ్లడ్ డోనార్ హబ్



యూనివర్సిటీ N.S.S. విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులచే బ్లడ్ డోనర్ హబ్ ను ఏర్పాటు చేశాం. అత్యవసర పరిస్థితులలో ప్రాణాధారమైన రక్తం అందించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డోనార్ హబ్ మంచి స్పందన వస్తుంది.

## 24 గంటల సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలు



డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ స్పృహ అలుమ్ని అసోసియేషన్ సభ్యులచే 24 గంటల ఆన్లైన్ సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలను అందిస్తున్నాం. కోవిడ్ పరిస్థితుల్లో ప్రజల్లో ఏర్పడిన గందరగోళాలు, భయాందోళనలు పోగొట్టడంలో సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలు ప్రధాన పాత్రను పోషించాయి.త్వరలో విశ్వవిద్యాలయంలో ఫుల్ టైం సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం.

## NSS సేవలు బోలపేతం



ఉభయ గోదావరి జిల్లాల్లో 290 ప్లేసెస్ యూనిట్లతో ఎన్.ఎస్.ఎస్. యూనిట్లతో రాష్ట్రంలోని అతి పెద్ద ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానిది. జాతీయ సేవా పథకం బలోపేతం చేస్తూ సమాజ హితమైన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. కోవిడ్ సమయంలో రక్తదాన శిబిరాలు, నిత్యావసర వస్తువుల పంపిణీ, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహించాం. దేశ రాజధానిలో జరిగే రిపబ్లిక్ డే పెరేడ్ కు నన్నయ విశ్వవిద్యాలయం ప్రతినిధిగా విద్యార్థులను పంపిస్తున్నాం.

## విద్యార్థులకు వసతుల కల్పన



విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పిస్తూ వారిని ఉన్నత విద్యలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం.స్టడీ రూములను ఏర్పాటు చేయడం, హాస్టల్ వసతులను మెరుగు పరచడం, ఫ్రీ వైఫై సదుపాయం మరియు స్టూడెంట్ క్లబ్ ను ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

## కంప్లైంట్ మేనేజ్మెంట్ సిస్టం

విశ్వవిద్యాలయానికి సంబంధించిన విద్యార్థులు, అధ్యాపకులు, ఎవరైనా ఏవైనా సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని పరిష్కరించేందుకు కంప్లైంట్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేసాం.

## క్వారంటైన్ సెంటర్ సేవలు



కోవిడ్ మహమ్మారి విజృంభిస్తూ లాక్డౌన్ విధించిన సమయంలో విశ్వవిద్యాలయ వసతి గృహాలను క్వారంటైన్ సెంటర్లుగా మార్చి ఆశ్రయం కల్పించాం.వర్సిటీతో పాటు, ఆయా సంస్థలచే భోజన ఏర్పాట్లను చేయిస్తూ సేవలందించాం.

## అంబేద్కర్ వార్షోత్సవాలు



ప్రభుత్వ సూచనల మేరకు విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాం.రాజ్యాంగం హక్కులు బాధ్యతలు అంబేద్కర్ జీవితం వంటి అనేక అంశాలు వివిధ రూపాలలో చర్చించి విద్యార్థులను చైతన్య పరిచాం. అంబేద్కర్ జీవిత విశేషాలతో 1000 కాపీల నన్నయవాణి ని ప్రచురించి అందరికీ అందించాం.

## అతిథులకు ఆదికవి ఆతిథ్యం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దిశా యాప్ ఆవిష్కరణకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదికయింది. దీనికి ముఖ్యఅతిథిగా గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. మహిళా సదస్సులకు మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హాజరయ్యారు. భాషా సదస్సుకు తెలుగు సంస్కృత భాషా అకాడమీ చైర్ పర్సన్ డా.నందమూరి లక్ష్మీపార్వతి హాజరయ్యారు. జానపద సదస్సుకు వంగపండు ప్రసాదరావు హాజరయ్యారు. ఈ విధంగా జాతీయ అంతర్జాతీయ సదస్సులకు ప్రముఖులు ఉన్నతాధికారులు హాజరవుతున్నారు.

## వినియోగ్ లెక్చర్ క్లబ్

ఐ.ఐ.టి., ఎన్.ఐ.టి. వంటి వాటిలో ఆచార్యులు, మేధావులు, శాస్త్రవేత్తలచే అమూల్యమైన ఆన్లైన్ లెక్చర్స్ ను విశ్వవిద్యాలయ క్యాంపస్ విద్యార్థులకు అందించే కార్యక్రమం వినియోగ్ లెక్చర్ క్లబ్. విద్యార్థులు విజ్ఞానాన్ని వినియోగించుకోవడమే వినియోగ్ లెక్చర్ క్లబ్ ఉద్దేశం.

## జీరో పర్సెంట్ ర్యాంగింగ్

జీరో పర్సెంట్ ర్యాంగింగ్ తో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గుర్తింపును పొందింది. యాంటీ ర్యాగింగ్, మద్యపానం మరియు మాదకద్రవ్య దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుంటారు.

## ప్రకృతి ఒడిగా నన్నయ



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం - రాజమహేంద్రవరం క్యాంపస్ ను ప్రకృతిఒడిగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. క్యాంపస్ ప్రధాన రహదారికి ఇరువైపులా అందమైన ఆహ్లాదకరమైన మొక్కలను ఏర్పాటు చేసాం. గ్రీనరీ డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అటవీ శాఖ అధికారులతో కడియం నర్సరీ యాజమాన్యంతో భాగస్వామ్యమై విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మొక్కలు నాటుతున్నాం. క్యాంపస్లోని ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచుతున్నాం.

## బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ప్రతిపాదన



ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందంతో కాకినాడ క్యాంపస్ లో బయోడైవర్సిటీ పార్క్ మరియు మ్యూజియంలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. కాకినాడ పట్టణానికి బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని ఆశిస్తున్నాం.

## లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్



ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని లక్షలాది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులకు అవసరమైన పాఠ్యాంశాలను ఆన్లైన్ ద్వారా అందించేందుకు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను ప్రారంభించాం. విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలో అధ్యాపకులందరూ బోధించిన పాఠ్యాంశాల ఆన్లైన్ లింకులు ఈ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టంలో అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు ఎప్పుడు ఎవరికి ఏ పాఠ్యాంశాలు అవసరమో వాటిని వీక్షించేందుకు వేలాది పాఠ్య బోధనలు అందుబాటులో ఉంచాం.

## డయిల్ ఆప్ నన్నయ



విద్యావరమైన సందేహాలను నివృత్తి చేసేందుకు డయిల్ అప్ నన్నయ 18008911801 సేవలను ప్రారంభించాం. ప్రతి శనివారం మరియు ప్రతి నెల మూడవ గురువారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు విశ్వవిద్యాలయ విద్య, పరిశోధన, పరీక్షలు వంటి సమాచారం తెలుసుకోవడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ సేవలను వినియోగించుకుంటున్నారు.

> If humanity is to progress, Gandhi is inescapable. He lived, thought and acted, inspired by the vision of humanity evolving towards a world of peace and harmony. We may ignore him at our own risk.
> -- Martin Luther King. Jr



## దాతల భాగస్వామ్యం



గోదావరి జిల్లాలోని సహృదయులైన దాతలను విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నాం. రోటరీ క్లబ్ రాజమండ్రి రివర్ సిటీ వారి సహకారంతో విశ్వవిద్యాలయ క్యాంపస్ లో సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశాం. ఆదిత్య శేషారెడ్డి గారి సహకారంతో హాస్టల్ లో ఆర్.ఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేశాం. మరి కొందరు దాతలను విశ్వవిద్యాలయ అభివృద్ధికి భాగస్వామ్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

## వినిమయ లెక్చర్ క్లబ్

విశ్వవిద్యాలయంలోని ఆచార్యులు తాము చేసిన పరిశోధనలకు సంబంధించిన కీలక అంశాలను వినిమయ లెక్చర్ క్లబ్ ద్వారా అందరికీ తెలియజేస్తారు. దీని ద్వారా విజ్ఞానం మరింత వికసించడానికి దోహదపడుతుంది.



## యూజీసీ డిప్లమో కోర్సులు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో తొలిసారిగా యుజిసి డిప్లమో కోర్సులను ప్రారంభించాం. ఆర్ట్స్, సైన్సెస్ మరియు ఇంజనీరింగ్లో UGC NSQF PG డిప్లొమా కోర్సులు అందిస్తున్నాం.

## ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణ



కోవిడ్ సమయంలో సమర్థవంతంగా ఆన్లైన్ క్లాసులను నిర్వహించి విద్యార్థులకు పాఠ్యాంశాలను పూర్తి చేశాం. ఉభయగోదావరి జిల్లాల్లో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు కచ్చితంగా ఆన్లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసి ఆన్లైన్ తరగతులు నిర్వహించాం. తద్వారా కోవిడ్ సమయంలో విద్యార్థులకు విద్యతో పాటు ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఉద్యోగ భరోసా, ఉపాధి కలిగింది.

## ఎస్.టి.పి.ఐతో ఎంఓయూ

విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ఇంక్యుబేషన్ సెంటర్ను అభివృద్ధి చేయడానికి STPI (Software Technology Parks of India) తో అవగాహన ఒప్పందంతో ముందుకు సాగుతున్నాం.

## సాంకేతిక సౌకర్యాల కల్పన



విశ్వవిద్యాలయంలోని వివిధ పరిపాలనా, విద్యా విభాగాలకు కంప్యూటర్లు మరియు ఐటి మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసి ఆధునికరించాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన ఇ-ఆఫీస్ విధానాన్ని అమలు పరుస్తున్నాం.

## అంతర్జాతీయ విద్యార్థుల సెల్

అంతర్జాతీయ విద్యార్థులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో పీజీ ప్రవేశాలు, అనుబంధ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు పొందేందుకు విదేశీ విద్యార్థులకు సహాయార్థం అంతర్జాతీయ విద్యార్థుల సెల్ ఏర్పాటు చేశాం.

## క్లస్టర్ వర్సిటీల అభివృద్ధి

ఉభయ గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, జెఎన్టియు కాకినాడ, డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం మూడు కలిసి క్లస్టర్ యూనివర్సిటీలుగా సహకార అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

## నాక్ సాధన



విశ్వవిద్యాలయానికి నాక్ (NAAC) గుర్తింపు ఎంతో అవసరం. దానిని సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.నాక్ గుర్తింపు వస్తే నిధులు సమృద్ధిగా వస్తాయి. విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుంది. ఈ ఏడాది నాక్ గుర్తింపును సాధిస్తాం.

**గోదావరి జిల్లాల అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయ పరిపాలన,ప్రగతి భాగస్వామ్యమై సహాయ సహకారాలు అందిస్తున్న మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు**

## కోవిడ్ కార్యక్రమాలు





జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కోవిడ్ కు ముందు అవగాహన కార్యక్రమం నిర్వహించాం. కోవిడ్ సమయంలో ప్రాంతీయ అధికారులతో కలిసి వ్యాక్సినేషన్ డ్రైవ్ ఉద్యోగుల కోసం నిర్వహించబడుతున్నాయి.


## ఆంగ్లోసోఫీ క్లబ్

విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు లాంగ్వేజ్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసేందుకు ఆంగ్లోసోఫీ క్లబ్ ను ఏర్పాటు చేశాం.ఆంగ్లభాషపై పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడమే ఈ క్లబ్ ముఖ్య ఉద్దేశం.

## వాల్ జర్నల్స్

విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనను పెంపొందించడానికి డిపార్ట్మెంటల్ వాల్ జర్నల్స్ ప్రారంభించడం మరియు వారి డిపార్ట్మెంట్ డొమైన్లోని ట్రెండ్లపై సమాచారం అందిస్తాం.





ఓ గాంధీ మా గాంధీ
తెల్లని శాంతి కపోతేలా వచ్చి
తెల్లవాని గుండెల్లో గుబులు పుట్టించి
తెల్లవాడు భారతమాతకేసిన శృంఖలాలను
తెగనరికి తెచ్చావు స్వాతంత్ర్య పరిమళాలు

ఓ శాస్త్రీ మా లాల్ బహదూర్
గాంధీకి నీవే నిక్కంబైన వారసుడవై
రాజకీయాల్లో నైతికతను పెంచి
పొరుగు శత్రువును బెదరగొట్టి
భారతీయుల హృదయాలలో నిలిచేవు

ఇద్దరు మహనీయుల పుట్టినరోజు
భారతజాతి కి మహోదయవేళ.

– రమణమూర్తి AIR
విశాఖ



## మా నన్నయవాణి పత్రిక

ఆదికవి మా నన్నయ వార పత్రిక
మా మది మెచ్చిన వీణాపాణి పుత్రిక
వారం వారం మన ముందుకు వస్తుంది
పరివారంకు మస్తు ఆనందం కలిగిస్తుంది !
కవితలను కథలను అచ్చేస్తుంది
కవులకు అవకాశం తానిచ్చేస్తుంది
ముద్రాక్షరాలకు చోటే ఇవ్వదు
ముద్రా గవాక్షకులను మీటవ్వదు !
మంచి మంచి నీతి కథలను అందిస్తుంది...
మంచి నెంచి తాను వెంటనే స్పందిస్తుంది
ఆన్లైన్లో చదువరులను అలరిస్తుంది
వారం వారం అందరినీ పలకరిస్తుంది !
ప్రోత్సాహాన్ని కోరి ఇస్తుంది కళాకారులకు
నిరుత్సాహాన్ని తరిమేస్తుంది
దూర తీరాలకు..
అందినంతలో అవకాశం
అందరికీ కల్పిస్తుంది
ముదమంది చదివేలా చేస్తుంది !
చిట్టి చిట్టి చిత్ర కథల నందిస్తుంది
ముట్టి సట్టి మంచి రచనలకు సందిస్తుంది
సాహితీ ప్రభలతోను మురిపిస్తుంది
సాహిత్య సభలను తాను జరిపిస్తుంది !

-గుర్రాల లక్ష్మారెడ్డి, కల్వకుర్తి,
నాగర్ కర్నూలు జిల్లా.

## విద్య - ఉద్యోగ అవకాశాలు



ప్లేస్మెంట్ డ్రైవ్ లు, జాబ్ మేళాలు మరియు క్యాంపస్ డ్రైవ్ లు, క్యాంపస్ లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. సైన్స్ అండ్ టెక్నాలజీ కి సంబంధించిన ప్లేస్మెంట్ డ్రైవ్ లతో పాటు వికాస వంటి సంస్థలతో అన్ని వర్గాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. త్వరలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తాం.

## స్టూడెంట్ సపోర్ట్ యాప్

స్టూడెంట్ సపోర్ట్ సర్వీసెస్ కోసం ఇన్-హౌస్ యాప్ అభివృద్ధి చేసి ప్రారంభించాం. విశ్వవిద్యాలయానికి విద్యార్థులకు మధ్య సమాచార వ్యవస్థగా ఇది పనిచేస్తుంది.

## జెగేట్, జెస్టోర్ సేవలు



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ద్వారా జెగేట్ మరియు జెస్టోర్ సౌకర్యాలను కొనుగోలు చేసి ప్రారంభించాం. ఈ సౌకర్యాలు అధ్యాపకులు మరియు పరిశోధనా పండితులకు ఎంతో ఉపయోగపడుతుంది. వారి పరిశోధన ప్రచురణలకు అవసరమైన విజ్ఞానాన్ని అందుకోవచ్చు.

## కోవిడ్ లో పరీక్షల నిర్వహణ

కోవిడ్ సమయంలో లక్షకు పైగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం పెద్ద చాలెంజ్ గా మారింది. అయినప్పటికీ ప్రభుత్వ సూచనల మేరకు కట్టుదిట్టమైన కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాం. సకాలంలో పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్నాం.



I have the greatest admiration for Mahatma Gandhi. He was a great human being with a deep understanding of human nature. His life has inspired me
- Dalai Lama

## నన్నయవాణి చిరస్థాయిగా నడవాలి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉన్నంత కాలం నన్నయవాణి పత్రిక చిరస్థాయిగా నడవాలని ఆకాంక్షిస్తున్నాను. విశ్వవిద్యాలయ సమాచారాన్ని సమగ్రంగా ప్రతి వారం అప్ డేట్ గా అందిస్తున్న నన్నయవాణి పత్రిక భవిష్యత్ లో మరింత అభివృద్ధిని సాధించాలని ఆశిస్తున్నాను. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు నూతన విధానాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కోవిడ్ సమయంలో రాష్ట్రంలోని ఏ విశ్వవిద్యాలయం చేయలేనన్ని వెబినార్లు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించడం చాలా గొప్ప విషయం. వెబినార్లు నిర్వహణ, నన్నయవాణి పత్రిక స్థాపన, ISO, AICTE సాధన వంటి వినూత్న విధానాలతో ప్రగతి పథంలో విశ్వవిద్యాలయాన్ని నడిస్తున్న వీసీ గారికి అభినందనలు. నన్నయవాణి పాఠకులకు, అభిమానులకు, విద్యావేత్తలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**జక్కంపూడి విజయలక్ష్మి, గౌరవ అధ్యక్షులు, ఏ.పి.విశ్వవిద్యాలయాల టీచర్స్ అసోసియేషన్.**

## విశ్వవిద్యాలయ మానసపుత్రిక నన్నయవాణి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మానసపుత్రికగా నన్నయవాణి వారపత్రిక ప్రజాదరణ పొందుతుంది. అందరికీ అర్థమయ్యే చక్కని భాషలో పత్రిక ప్రతీ సోమవారం ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా, ప్రత్యేక సంచికల ద్వారా విశ్వవిద్యాలయ సమాచారాన్ని, విద్య విజ్ఞాన సమాచారాలను అందిస్తుంది. విశ్వవిద్యాలయ స్థాయిలో తెలుగు భాషలో వార పత్రికను ప్రారంభించిన వీసీ జగన్నాథరావు గారికి అభినందనలు. పత్రికను నడపడం అంటే చాలా కష్టమైన పని. దానిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న సంపాదక మండలికి శుభాకాంక్షలు.

**డా.నందమూరి లక్ష్మీపార్వతి, చైర్ పర్సన్,తెలుగు,సంస్కృత అకాడమి.**

# గిరిజన వర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తాం

**సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ - వైస్ ఛాన్సలర్ ఆచార్య.టి.వి.కట్టమణితో ముఖాముఖి.**

**ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ఆచార్య టి.వి.కట్టమణి కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కట్టమణి పర్యటించారు. (వారితో ఎడిటర్ ముఖాముఖి)**



**సర్. నమస్సులు ! తమ బాల్యం, విద్యాభ్యాస విషయాలు....**

నేను కర్ణాటక రాష్ట్రంలో జన్మించాను. విద్యాభ్యాసమంతా కర్ణాటకలోనే సాగింది. జాతీయ భాషపై ఉన్న ఆసక్తితో ఎం.ఏ. హిందీ, పిహెచ్.డి.చేశాను. హిందీ, ఇంగ్లీషు, కన్నడ భాషలలో రచనలు, సాహిత్యంపై ఆసక్తి ఎక్కువ.

**తమ బోధన, పరిశోధనలు, ప్రచురణలు....**

జూలై 1979 నుండి గురు స్థానంలో ఉన్నాను. సుమారు 41 సంవత్సరాలు టీచింగ్ అనుభవం. దానిలో 17 సంవత్సరాలు ఆచార్యునిగా ఉన్నాను. 36 మంది విద్యార్థులు పిహెచ్.డి.లను పూర్తి చేసారు. 15 పుస్తకాలను, 37 పరిశోధన పత్రాలను, కథనాలు ప్రచురితం చేశాను. 20కి పైగా పుస్తకాలను అనువదించాను. ఏ వృత్తికి లేని గొప్ప స్థానం గురువుకు ఉంది. నాకు ఉపాధ్యాయవృత్తి అంటే చాలా ఇష్టం.

**తమరు చేపట్టిన బాధ్యతలు,లభించిన పురస్కారాలు....**

జాతీయ విద్యా విధానం, HRD భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలో విద్య నాణ్యత మెరుగుదల మరియు చేరిక కార్యక్రమానికి (EQUIP) ఎక్స్పర్ట్ మెంబర్ గా, భారత ప్రభుత్వ గిరిజన సంక్షేమ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఉన్నాను. సౌహార్ద్ అవార్డు 2018, వాగర్ద్ నవరత్న అవార్డు -2018, అల్వా యొక్క నుడిసిరి అవార్డు 2017, కర్ణాటక రాజ్యోత్సవ అవార్డు - 2016, శిక్షా విభూషణ్ అవార్డు 2016, G. P. రాజరత్నం లిటరేచర్ ప్రమోషన్ వంటి 11 అవార్డులు ప్రదానం చేశారు.

**కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉద్దేశాలు, లక్ష్యాలు....**

భారతదేశంలో వెనుకబడి ఉన్న గిరిజనులకు విద్య, ఉపాధి, నైపుణ్యాలు, జీవన విధానం పెంపొందించాలనే ఉద్దేశంతో గిరిజన విశ్వవిద్యాలయ ఆవిర్భావం జరిగింది. గిరిజనులను మెయిన్ స్ట్రీమింగ్ లోకి తీసుకురావడానికి భారత రాజ్యాంగం 7.5 శాతం రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్ ఫలాలు పూర్తి స్థాయిలో అందరికీ అందే విధంగా వారి జీవన స్థితిగతులు మిగిలిన వ్యక్తులతో సమానంగా ఉండేలా చేయడానికి విద్య ఒక సాధనం. ప్రతీ గిరిజన కుటుంబాలలో అందరూ చదువుకోవాలని కుటుంబంలో ఒక వ్యక్తికైన ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో గిరిజన విశ్వవిద్యాలయం ముందుకు సాగుతుంది. గిరిజనులకు సంబంధించిన ఆహారం,కళలు, సంస్కృతి, క్రీడలు, చిత్రలేఖన నైపుణ్యాలు, నృత్యం వేషభాషలు, తదితర అంశాలలో పరిశోధన చేయడం, వాటిని భద్రపరచి భావి తరాలకు అందించడం, విశ్వజనీనం చేయడం ప్రధాన లక్ష్యంగా యూనివర్సిటీ ముందుకు సాగుతుంది.

**ప్రస్తుతం కేంద్రీయ విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సులు....**

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం 4 కోర్సులున్నాయి. మరో 8 కొత్త కోర్సులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ధ్యేయంతో ప్రారంభిస్తున్నాం. ఎం.ఎస్సీ ఔషధ రసాయనిక శాస్త్రం, బి.బి.ఏ, ఎం.బి.ఏ ట్రావెల్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్, బి.ఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సి మరియు బికామ్ ఒకేషనల్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులను విద్యార్థులకు అందిస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో పీజీ డిప్లమా ఇన్ డెటా సైన్స్ అండ్ ఎనలైటిక్స్ కోర్సును నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి అనుసంధానంతో నిర్వహిస్తున్నాం.

**గిరిజన సంస్కృతి, అభివృద్ధిలో మీ పాత్ర...**

బొబ్బిలి వీణ తయారి, పొందూరు ఖాదీ వస్త్రాల తయారి మరియు మర్కెటింగ్, పీచు పరిశ్రమ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్, బంగాళా పెంకుల తయారి, మామిడి తాంద్ర తయారి మరియు మార్కెటింగ్, ఏటి కొప్పాక కొయ్యబొమ్మల తయారి మరియు రసాయన రహిత రంగుల ఉత్పత్తులు వంటి అంతరించిపోతున్న కళలు, వృత్తులను వెలికితీయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.

**నన్నయ - గిరిజన విశ్వవిద్యాలయ సంబంధం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన సెంటర్ ను ఏర్పాటు చేస్తాం. ఉభయగోదావరి జిల్లాల పరిధిలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు అందుబాటులో నన్నయ విశ్వవిద్యాలయం కేంద్రంగా విద్యా, పరిశోధనలు సాగించేందుకు ప్రయత్నిస్తాం. నన్నయ విశ్వవిద్యాలయం అనుసంధానంతో కడియం నర్సరీలపై పరిశోధనలు సాగిస్తాం. రంపచోడవరం ఐ.టి.డి.ఏ. అనుసంధానంతో వివిధ గిరిజన ఉత్పత్తులపై మార్కెటింగ్ మెలుకువలు నేర్పించి గిరిజనాభివృద్ధికి కృషి చేస్తాం.

**యువతకు మీరిచ్చే సూచన..**

అందరికీ ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి. అందరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షిస్తున్నాను. యువత నైపుణ్యాలను సంపాదించుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటారని ఆశిస్తున్నాను. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి సహాయ సహకారాలతో గిరిజన విశ్వవిద్యాలయం,నన్నయ విశ్వవిద్యాలయం అనుసంధానంగా గోదావరి జిల్లాల్లోని గిరిజనాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం.

సంతోషం సర్. కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా తమరు అందిస్తున్న సేవలు మరిన్ని ఫలితాలను ఇవ్వాలని,గిరిజన యువత విద్య, ఉద్యోగ, ఉపాధిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. కేంద్రీయ విశ్వవిద్యాలయ సేవలకు నన్నయవాణి తమకు కృతజ్ఞతల్ని అందిస్తుంది. ధన్యవాదాలండి.


**థాంక్యూ ఆనంద్. మళ్ళీకలుద్దాం.**

గాంధీజీ సాహచర్యం, ఆశ్రమ జీవితం నా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయి. కాలినడకన దేశమంతా చుట్టిరావాలన్న సంకల్పానికి అదే ప్రేరణ.ఆ ప్రయాణంలో భూదానోద్యమ భావన ప్రాణం పోసు కుంది. కొత్త నినాదంతో నా ప్రయాణం మొదలైంది. ఆ ఆలోచనకు అంకురం అతడే, మహాత్ముడే!

- వినోబా భావే.




# A Teacher's Prayer



Help me to remember the greatness Of the work which has been given to me to do.
Help me always to remember that I work with the most precious materials in the world - the mind of the child.
Help me always to remember that I am making marks upon that mind which time will never rub out.
Give me patience to teach who are slow to learn, and even those who refuse to learn.
When I have to exercise discipline, help me to do so in sternness and yet in love.
Keep me away from the sarcastic and the biting tongue.
Help me to encourage and never to discourage those who are doing their best,even if that best is not very good.
Help me to help those children not to store things in their memories but to be able to use their minds and to think for themselves.
And in the midst of all the worries and the frustrations of my job - help me to remember that the future of nation and of the world is in my hands.

by...
**William Barclay**

# గురు దేవుని ప్రార్థన !



భగవాన్! నాకు విహితమైన అధ్యాపక వృత్తి ఎంత పవిత్రమైనదో, ఎంత సమున్నతమైన కర్తవ్యమో గుర్తించి, సదా స్మరించుకొనుటకు నీ సహాయమర్థించుచున్నాను. విశ్వాంతరాళమందు అత్యంత అమూల్యమైన విద్యార్థి మనసులతో నేను వర్తించుచు వ్యవహరించుచున్నానని అనుక్షణమూ స్మరించుకొనుటకు నీ సహాయము వేడుకొనుచున్నాను. విద్యార్థుల లేత మనసులపై కాలము సైతము చెరుపలేని ప్రగాఢ ముద్రలను వేయుచుంటినను స్మరణ నాకు సదా అనుగ్రహింపుము.

నెమ్మదిగా నేర్చుకొను, నేర్చుకొనుటకు ఇష్టము లేని విద్యార్థులకు సైతం నేర్పుగా నేర్పగల ఓర్పునొసంగి నా బోధనకు తగిన ప్రతిభనిచ్చి సహాయమొనర్పుము. క్రమశిక్షణ విషయంలో అవసరమగు కర్కశత్వమును పైకి బాహాటముగా ప్రదర్శించు చున్నను అంతరంగమున మాత్రము అనురాగ పూర్వకమైన హృదయమొసంగి సహాయమందిమ్ము.వ్యంగ్య ధోరణికి, మనస్సునకు బాధ కలిగించు సంభాషణమునకు నన్ను దూరము చేసి కాపాడుము.

తమ శాయశక్తులా కృషి చేయు విద్యార్థులను, ఆ కృషి సర్వోత్తమమైనది కాకున్నను, వారిని నిరంతరం ప్రోత్సహించుటకు, వారిని ఎన్నడూ నిరుత్సాహపరచకుండుటకు తగిన శక్తి యుక్తులను ప్రసాదించుము. కేవలం కంఠస్థమొనర్చుటగాక,


విద్యార్థులు తమంతటతాము సొంతముగా ఆలోచించగల మేధాశక్తిని అలవర్చుకోగల సదభ్యాసమును వారికి నేర్పగల బలమొసంగుము.

పరాత్పరా! నా ఉద్యోగ బాధ్యతల నిర్వహణములో నైరాశ్యము, దుఃఖమయ పరిస్థితుల మధ్య నా వ్యక్తిగత విషయముల లంపటములు నాకు మాత్రమే పరిమితము కావలెను.అట్టి విషమ దశయందు సైతం నా జాతి భవితవ్యమేకాక యావత్ప్రపంచ భవితవ్యం నా చేతులలో ఉన్నదని గుర్తించి, ఆ విషయాన్ని నేను ఎన్నడూ ఏమరుపాటు పొందని శక్తిని నా స్మృతి యందు నిలిపి నన్ను అనుగ్రహింపుము.

టీచర్స్ ప్రేయర్ : విలియం బర్క్ లీ
తెలుగు అనువాదం:
ఆచార్య పొన్నపల్లి శ్రీరామారావు,
ప్రిన్సిపాల్(ర) డిగ్రీ కళాశాల, మలికిపురం.

# లోకానికి ఒక లేఖ

- అబ్రహం లింకన్



ఇంకొక రెండు గంటల్లో మా అబ్బాయి మొట్టమొదటిసారిగా బడిలో చేరబోతున్నాడు.ఈ లోకంలో ఉన్న మీరందరూ వాడిని చేయి పట్టుకొని నడిపిస్తారని నా ఆశ.

కొంతకాలంపాటు అంతా వింతగానూ, విడ్డూరంగానూ ఉండక తప్పదు.మీరందరూ వాడిని కొంచెం సుకుమారంగా చూస్తారని కూడా నా ఆశ.ఇప్పటిదాకా ఇంట్లో పెత్తనమంతా వాడిదేనని మీకూ తెలుసు.ఇంటి వెనుక తోట అంతా వాడి పరిపాలనలోనే ఉంది.ఎప్పుడైనా కన్నులు చెమ్మగిల్లితే ప్రక్కనే నాకోసం చూస్తాడు.

కానీ ఇప్పుడో... మొత్తం జీవిత రంగమే మారిపోతున్నది. కొంచెంసేపు గడిస్తే, ఇంటి ముందరి మెట్లుదిగి,వెనుకకు తిరిగి టాటా చెప్పి,గొప్ప సాహసవీరుడన్నట్లు బడి దగ్గరకు వస్తాడు.ఈ సాహసంలో విఘాతాలు, విషాదాలు, విచారాలు ఉండటం కూడా తథ్యమే.

ఈ ప్రపంచంలో జీవించడానికి శ్రద్ధా విశ్వాసాలు,ప్రేమ,ధైర్యము ఉండి తీరాలి.వాడు ఇంకా ఇవేవీ తెలియని చిన్నతనంలో ఉన్నాడు.కనుక వాడిని దగ్గరకు తీసుకొని,వాడు నేర్చుకోవలసిన విషయాలన్నీ అర్థమయ్యేటట్లు చేస్తారని నా ఆశ.
వాడికి శిక్షణ ఇవ్వండి.చేతనైతే ఆ పని సౌమ్యంగా చెయ్యండి.
వాడు నేర్చుకోక తప్పదు.మనుష్యులందరూ న్యాయబద్ధులుగా ఉండరనీ,అందరూ నిజమే చెప్పరనీ నాకు తెలుసు.అసుర శీలం కలవాళ్ళతోపాటు అమరశీలం కలవాళ్ళు కూడా ఉన్నారనీ, ప్రజలను జీవచ్ఛవాలుగాచేసే రాజకీయ వాదులతో పాటు ప్రజాసేవకై ఆత్మార్పణం చేసే నాయకులున్నారని వాడికి తెలియాలి.ఒకడు శత్రువుగా ఉంటే ఇంకొకడు మిత్రుడుగా ఉంటాడని కూడా నేర్పండి.

పోట్ల దున్నపోతులాగా పుందరించి మీద మీదకు వచ్చేవాళ్లే మట్టికరచి మట్టిలోనే కలసిపోతారని కూడా వాడికి ఎంత త్వరగా తెలిస్తే అంత మంచిది.ఉద్గ్రంథాలలో ఉన్న అద్భుతాలు వాడికి తెలియాలి.వియత్పథంలో విహంగాలు, దినమణి రశ్మిలో తేనెటీగలు, హరితగిరులపై అలరించే విరులు, ఈ అన్నిటి వెనుక ఉన్న సృష్టి రహస్యం అవగాహన చేసుకొనడానికి వాడిని కొంతసేపు ప్రశాంతంగా ఉండనివ్వండి.

మోసగించి పైకి పోవడంకంటే కపటంలేని నిష్ఫలత్వంతో ఉండటమే ఎంతో గౌరవమని వాడికి తెలియాలి.ఇతరులెంత చెప్పినా ఒప్పుకొనలేనప్పుడు వాడి ఊహలమీద విశ్వాసం వాడికి ఉండనివ్వండి.

పేరుకోసమో, పెన్నిధికోసమో పిచ్చిగా రెచ్చిపోయే మందజనుల వెంట పడనివ్వని మనోబలం వాడికి ఇవ్వగలరా?అందరు చెప్పేదీ వినవచ్చు,కానీ అంతరంగంలో ఉన్న సత్యమనే తెరమీది వెలుగులో నిలబడగలిగిన వాటినే వాడు అనుసరించేటట్లు చేసి చూపించండి.బ్రతుకు తెరువు విషయంలో భుజ బలాన్ని,బుద్ధి బలాన్ని ఎక్కువ ఆశ పెట్టిన వాడికే ముడుపు కట్టినప్పటికీ ఆ ప్రభావం వాడి హృదయం మీద కానీ,అంతరాత్మ మీద కానీ పడకూడదు.

అనుచితమైన పని చెయ్యాలని అలమటించి అరచి చచ్చేవాళ్ళు ఎంతమంది ఉన్నా తనకు ఉచితమని తెలిసిన దానికోసం నిలబడి ప్రతిఘటించే బలం వాడికి రావాలి.ఈ శిక్షణ అంతా సౌమ్యంగా ఇవ్వండి.కానీ గారాబం చేయవద్దు.నిప్పులో ఉండవలసిన పరీక్ష నెగ్గి నిగానిగలాడుతూ వెలుపలికి వచ్చినదే నిజమైన ఉక్కు అన్న సంగతి కూడా నాకు తెలుసు.నా ఆశ ఆకాశమంత అంటే,ఆ మాట నిజమే,కానీ మీరు చెయ్యగలిగినది చెయ్యండి.

ఇంతగా అభ్యర్థించటం ఎందుకంటే ఈ రోజు వరకు వాడు అభం,శుభం ఎరుగడు. ఇతరులను ద్వేషించటం ఎరుగడు....

(అనువాదం : స్వర్గీయ శ్రీ వెంపటి కృష్ణమూర్తి గారు, తెలుగుశాఖ, శ్రీ వై.ఎన్. కళాశాల,నరసాపురం,ప.గో.జిల్లా.)

# ఔరంగజేబు తన గురువునకు వ్రాసిన లేఖ



మీరు నాకు అనవసరమగు అరబ్బీ భాషను నేర్పుటకు పెక్కేండ్ల కాలమును నిరర్థకముగా గడిపి సుకుమారమైన నా బుద్ధిని తీక్షణమైన నా జ్ఞాపకశక్తిని వృధాగావించినారు. జీవితమందెన్నడును ఉపయోగపడని భాషను రాకుమారులకు నేర్పుటయందు పది పన్నెండు సంవత్సరములు వెచ్చించుట ఎంతో హాస్యాస్పదము గదా! ఉపయోగపడు విద్యలు బాలురకు వారివారి బుద్ధినిబట్టి చిన్ననాడే నేర్పుటలో కాలము గడుపుటకు మారుగా,గురువగు మీరే మా అమూల్య బాల్యమును వృధా చేసితిరి కదా!

అయ్యో! భూగోళ విజ్ఞానమన్నది మాకు నేర్పనేలేదే!పోర్చుగలు,హాలండు, ఇంగ్లాండు మున్నగు దేశములున్నవని, అవి ఆయా ప్రదేశములందున్నవని మీరు మాకు నేర్పినారా? ఆ దేశములు దీవులా? ద్వీప కల్పములా? సమతలములా? ఎత్తు ప్రదేశములందున్నవా? అన్న సంగతులు మాకు తెలియవలదా? చీనా,పారశీకము, తార్తారి మున్నగు దేశముల రాజులు భారతదేశపు పాదుషా పేరు విన్నంతనే గజగజ వణికి పోయెదరని మీరు నా ఎదుట చేసిన ముఖస్తుతి వలననే ఆ దేశములు,దేశ చరిత్రములు నాకు తెలిసిపోయినవని మీరు భావించినారా?

ఈ ప్రపంచమందున్న వేర్వేరు రాజ్యములెన్ని? ఆయా రాజ్యములందలి ఆచారవ్యవహారములెట్టివి? ఆయా రాజ్యములందలి సంపత్తులు,విపత్తులెట్టివి? ఆయా దేశస్థుల యేయే గుణ, అవగుణముల వలన ఎటువంటి మార్పులు అక్కడ చోటు చేసుకున్నావో? ఎటువంటి మహత్కారణములచే మహా సామ్రాజ్యములు నేల కూలినవో? చరిత్రాధ్యయనము లేకనే మాకెట్లు తెలియగలవు? బోధించి తీరవలసిన ఈ అంశములను మీరు మాకు బోధింపనేలేదే?

పైన వివరించిన మిక్కిలి ఆవశ్యకములైన వివిధాంశములను నేర్చుకొని రాకుమారులు జ్ఞాన సంపన్నులై, తమ బుద్ధిని వికసింప చేసికొనవలదా?! కావున రాకుమారుల జ్ఞానార్జనకు తగిన కాలమగు బాల్యదశ యందు ఒక్కొక్క క్షణము మిక్కిలి విలువైనవని తెలిసియు మీరు నా అమూల్యమైన బాల్యదశను వృధాచేసినారే?

లేనిపోనట్టియు, బుద్ధిని భ్రమింపజేయునట్టియు, లౌకిక వ్యవహారములకు ఏ మాత్రము ఉపయోగపడనట్టియు పరభాషా జ్ఞానమును మీరు నాకు నేర్పుచు, కృతకృత్యులమైతిమని మురిసినారే?! మొదట పరభాష నొకదానిని నేర్పి, దాని ద్వారా శాస్త్రములు, న్యాయము, నీతి, ధర్మము మున్నగు అత్యవసర విద్యలను నేర్పుట సులభమని యెంచినారా?! అత్యవసరములగు విద్యలన్నియు మీరు నాకు నా మాతృభాషయందే నేర్పియుండకూడదా?!

మీరనేక సంవత్సరములు... బ్రహ్మ, చిదాకాశము, ఖట పటములు మున్నగు నీరస పదములతో ఏదో ఒక 'మహత్తర' విషయమును నాకు బోధింప విఫల ప్రయత్నమొనర్చుట, ఆ విషయములను గ్రహించుటకు నేను పెక్కు తడవలు విఫల ప్రయత్నమొనర్చుట నాకింకనూ గుర్తున్నది! కానీ అందువలన నా జ్ఞాన కోశమునకు, రాజ్యపాలనకు ఏమి ఒరిగినది?! మీరు మాటిమాటికి ఉచ్చరించిన నీరస పదములు,ఉచ్చారణా కఠినములైన ఖటపటాది శబ్దములు మాత్రము కొన్ని నాకు జ్ఞాపకమున్నవి. కానీ తత్సంబంధమైన విషయచర్చ మాత్రము నేను ఎప్పటిదప్పుడే మర్చిపోయితినని మనవి చేసికొనుచున్నాను.

మూడులును,అజ్ఞానులును అగు మావంటి వారికి మాత్రము... మీరు సర్వజ్ఞులు అని, సర్వశాస్త్ర పారంగతులని... భ్రమతో కూడిన వృధా గౌరవభావము కొంతకాలము నిల్చియుండుట ఒక్కటే మీకు కల్గిన ఏకైక లాభము!! అందుచే, చాలా కాలము మీ మాటను మేము మన్నించుట జరిగినది.


నేను మిమ్ములను నా రాజసభయందు ఒక సర్దారుగా నియమింపవలెనని నన్ను మీరు నేడు కోరుచున్నారు. కానీ,ఏ అర్హత చూసి మీకు నేనాపదవి నీయవలయునో చెప్పెదరా? రాజకీయ, సైనిక, లౌకిక విద్యలలో... ఏ విద్య నేర్పితిరని మీకొక పదవినిచ్చి మిమ్ము గౌరవింపవలయునో?! అవసరమగు విద్యలలో నన్ను పారంగతునిగా చేసియున్నచో... అలెగ్జాండర్ చక్రవర్తి తనకు పరమపూజ్య గురువర్యుడగు అరిస్టాటిల్ మహా విద్వాంసుని యెడల చూపిన పూజ్య భావమువంటి పరమపూజ్య భావమునే మీ యెడల నేను చూపియుండెడివాడను. కానీ అట్టి ఉపయోగకరమగు శిక్షణగాని, లాభకరమగు విద్యలనుగాని రవ్వంతయేనియు మీవలన నేను పొందియుండలేదు. కావున మీ యెడల గౌరవముగానీ, ఆరాధనా భావముగానీ లేశమైనను నాకు లేవు!! మీరు వచ్చిన త్రోవనే వెళ్ళ వచ్చును.



మీరు మీ పల్లెలోనే ఏదో దైవనామ స్మరణతో కాలమును పుచ్చుడు.

"మీరం నా రాజసభలోనికి ప్రవేశింపరాదనియు, ఇచ్చటివారెవ్వరికిని మీరెవ్వరో తెలియకూడదనియు నా నిశ్చితాభిప్రాయము."

**(అనువాదం: శ్రీ కొమర్రాజు వెంకట లక్ష్మణరావు 1910)**



విద్యార్థి దశలో మహాత్మాగాంధీ ఉద్యమ కార్యాచరణ నన్ను విపరీతంగా ప్రభావితం చేసింది. నాకు మహాత్ముడే రాజకీయ గురువు.నేను పుట్టిన నేల మీదనే మహాత్ముడు అహింసా ఉద్యమాన్ని ప్రారంభించటం నాకెంతో స్ఫూర్తి. గాంధీజీ ఎలాంటి బలహీనతలులేని ఉదాత్త మానవుడు.

- నెల్సన్ మండేలా.

# సమర్థవంతంగా పనిచేయడమే జక్కంపూడికి నివాళి



జక్కంపూడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీసీ

09.10.21 (మీడియాసెల్) విశ్వవిద్యాలయ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయడమే విశ్వ విద్యాలయ స్థాపనకు కృషి చేసిన జక్కంపూడి రామ్మోహన్ రావుకు నిజమైన నివాళి అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాల యంలో శనివారం జక్కంపూడి రామ్మోహన్ రావు 10వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ జగన్నాథరావు జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో స్థాపించడానికి జక్కంపూడి రామ్మోహన్ రావు విశేష కృషి చేశారని అన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వారి సేవలను స్మరించుకుంటూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అవసరమైన ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు లను సాధించామని ప్రస్తుతం నాక్ గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని విశ్వవిద్యాల యంలోని సిబ్బంది అంతా నాక్ గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు. జక్కంపూడి కృషి ఫలితంగా రాజమహేంద్రవరంలో ఏర్పాడిన నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయడానికి సమర్థ వంతంగా పని చేయటమే నివాళి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డా.కె.వి.స్వామి, డా.పి.విజయ నిర్మల, డా.పి.వెంకటేశ్వరరావు, డా.ఎన్.ఉదయ భాస్కర్, డా.ఎం.గోపాలకృష్ణ, డా. టి.సత్యనారాయణ, డా. ఫణీంద్ర, గౌతమ్ నాయుడు పాల్గొన్నారు.

## నన్నయ అభివృద్ధికి దాతల సహకారం అవసరం : వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

09.10.21 (మీడియాసెల్) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరమని, సహృదయంతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో శుక్రవారం వీసీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ గోదావరి జిల్లాల్లోని విద్యాలయాలను దేవాలయాలుగా భావించి వాటి అభివృద్ధికి పాటుపడే మహనీయులు ఉన్నారని వారి సహాయ సహకారాలతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. గోదావరి జిల్లాల్లోని ఉన్నత విద్యను అందరికీ అందించాలనే గొప్ప లక్ష్యంతో ఏర్పాడిన ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయమని దీనిని అభివృద్ధి చేసుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు దాతలు సహృదయంతో ముందుకు రావాలని వీసీ కోరారు. దాతలు, ఫిలాంత్రోఫిక్ సొసైటిలు, ట్రస్ట్ లు, ఓ.ఎన్.జి.సి, పేపర్ మిల్, అవంతి, హార్లిక్స ఫ్యాక్టరీ, కోకోకోలా వంటి సంస్థలు మరియు అనుబంధ కళాశాలలు అందరూ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. దాతల సహకారంతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కమిటీ విశ్వవిద్యాలయానికి అవసరమైన వనరులు, వసతులు, భవనాలను సమకూర్చే విధంగా దాతలకు మార్గనిర్దేశం చేస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధి పాటుపడాలని తెలిపారు. దాతల సహాయ సహకారాలతో అభివృద్ధి వైపుకు నడుస్తూ వారిని విశ్వవిద్యాలయం తరుపున గౌరవించుకుంటూ సమష్టిగా కృషి చేస్తూ ప్రగతి పథంలో పయనిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ,డా.సుంకర వెంకటేశ్వరరావు డా.తలారివాసు, డా.బిక్కిన బాలకృష్ణ, లీగల్ ఆఫీసర్ నందపు నాగేంద్రరావు, పి.ఆర్.వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకుందాం

**ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి మెంబర్ సెక్రటరీ డా.నళినీమోహన్, ఐ.ఎఫ్.ఎస్,**




సమావేశంలో మాట్లాడుతున్న డా.డి.నళినీ మోహన్

08.10.21 (మీడియాసెల్) జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకొంటు సమాజహితంగా జీవించాలని ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి మెంబర్ సెక్రటరీ డా.డి.నళినీ మోహన్, ఐ.ఎఫ్.ఎస్, అన్నారు. ఆదికవి నన్నయయూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డ్ గుంటూరు ఆధ్వర్యంలో వైల్డ్ లైఫ్ వీక్ సెలబ్రేషన్స్ 2021 ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి మెంబర్ సెక్రటరీ డి.నళినీ మోహన్ హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులను చైతన్య పరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ పరిణామక్రమంలో వన్యప్రాణులు, పెంపుడు జంతువులు ఎలావేరు చేయబడ్డాయో తెలియజేస్తూ వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను గురించి వివరించారు. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సమష్టిగా జీవవైవిధ్యాన్ని కాపాడుకుంటూ సమాజహితంగా జీవించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి జీవవైవిధ్య పరిరక్షణకు అనేక కార్యక్రమాలునిర్వహిస్తుందని చెప్పారు. గ్రామీణ స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటుచేసి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఔషధ మొక్కల పెంపకం మరియు ఉపయోగాలను తెలియజేయడంతో పాటు రాష్ట్రంలోని 13 వేల కుటుంబాలకు ఔషధ మొక్కలను అందించి ఔషధ మొక్కల తోటలను ఏర్పాటు చేశామన్నారు. జీవవైవిధ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూవారిని చైతన్యపరుస్తున్నామని చెప్పారు. విద్యార్థులనే బయోడైవర్సిటీ బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆధునిక అభివృద్ధి పేరుతో కాలుష్యం కోరల్లో చిక్కుకుంటున్నామని పర్యావరణ హితంగా అభివృద్ధి ఉండాలని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలోని కోరంగి అరణ్యాన్ని విద్యార్థులందరూ వీక్షించాలని జీవవైవిధ్యానికి సంబంధించిన అనేక కీలక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ లో బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు.జీవవైవిధ్య కార్యక్రమాలపై విశ్వవిద్యాలయ వీసీ, రిజిస్ట్రార్ మరియు అధ్యాపకులు చూపిస్తున్నప్రత్యేక శ్రద్ధకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులచే జీవవైవిధ్య పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డా.ఎ.మట్టారెడ్డి, అధ్యాపకులు డా.పి.విజయనిర్మల, డా.టి.పద్మావతి, రాష్ట్రజీవవైవిధ్య పురస్కార గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వీసీ జగన్నాథరావు



సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వీసీ జగన్నాథరావు

08.10.21 (మీడియాసెల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛాన్నిచ్చి అభినందనలు తెలియజేశారు.ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వీసీ వివరించారు. విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ., ఎ.ఐ.సి.టి.ఈ. గుర్తింపును తీసుకువచ్చామని ఈ ఏడాదిలోనే నాక్ గుర్తింపును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు.కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో విద్యార్థులలో విజ్ఞానాన్ని నింపేందుకు వెబినార్లు నిర్వహించామని, తెలుగు రాష్ట్రాలలోనే 100కు పైగా వెబినార్లు నిర్వహించి తొలి స్థానంలో ఉన్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దిశ యాప్ ఆవిష్కరణ విశ్వవిద్యాలయంలోనే జరిగిందని ప్రభుత్వ ప్రోత్సాహంతో సమాజ హితమైన మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వీసీ తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి తమవంతు సహాయ సహకారాలను అందిస్తానని సజ్జల రామకృష్ణారెడ్డి తెలియజేశారన్నారు.

## నన్నయలో కోవిడ్ వ్యాక్సినేషన్ పరిశీలించిన వీసీ



వ్యాక్సినేషన్ డ్రైవ్ ను పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

08.10.21 (మీడియాసెల్) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న తరువాత తీసుకోవల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాజమహేంద్రవరం డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ. డాక్టర్ పితాని కోమల, రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.టి.రవికుమార్ ల సహకారంతో కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశామని అన్నారు. సుమారు 250 కోవిషీల్డ్ డోసులను అందుబాటులో ఉంచామని విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవిడ్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అందరూ తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. వ్యాక్సిన్స్ వేయించుకున్న తరువాత కూడా కోవిడ్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలియజేశారు. కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత!

నన్నయవాణి పత్రికకు సహాయ, సహకారాలను అందిస్తున్న విశ్వవిద్యాలయ సిబ్బందికి, విద్యావంతులకు,రచయితలకు,విద్యార్థి మిత్రులకు,పాఠకులకు సవినయ నమోవాకములు.

సంపాదక మండలి, నన్నయవాణి

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in